
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 13, ఆగస్టు 2024 | 16 పేజీలు

## ప్రజావాణికి జిల్లా అధికారులు హాజరు కావాలి



2లో...

**కలెక్టరేట్ సిబ్బందికి బయోమెట్రిక్ తప్పనిసరి**

**శాఖల వారీగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నోట్స్ పంపాలి**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

ప్రభాతవార్త, సూర్యాపేట : జిల్లా అధికారులు ప్రజావాణికి తప్పక హాజరు కావాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్ లతతో కలిసి పాల్గొని అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.

# ఊపందుకున్న వరి సాగు

**ఎరువుల కొరత లేదంటున్న అధికారులు**

**సన్నాల సాగుకు ప్రాధాన్యత**

**జిల్లాలో 6.34 లక్షల ఎకరాల సాగు లక్ష్యం**

**ఎస్సారెస్పీపైన ఆయకట్టుకు విడుదల కాని నీరు**

ప్రభాతవార్త, సూర్యాపేట: వానాకాలం వరి సాగు పనులు ఊపందుకున్నాయి. సాగర్ ఎడమ కాలువ నీరు విడుదల చేయడంతో జిల్లాలో వ్యవసాయ పనుల్లో భాగంగా వరి నాట్లు వేసే కార్యక్రమాన్ని ముమ్మరం చేశారు. వర్షాలు కురవడం కొంత మేరకు ఆలస్యమైనప్పటికీ నాగార్జునసాగర్ డ్యాం నిండడంతో కాల్వ కింద వరి నాట్లు జోరుగా సాగుతున్నాయి. జిల్లాలో నాలుగైదు రోజుల్లో వరి నాట్లు వేసి పనులు పూర్తి చేయనున్నారు. సూర్యాపేట జిల్లాలో 2024-25 సంవత్సరానికి గాను 6,34,400 ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేసేలా వ్యవసాయ శాఖ అధికారులు కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. పరిస్థితులకు అనుగుణంగా వరి 4,65,000 ఎకరాల్లో సాగు చేస్తారని అధికారులు భావిస్తున్నారు.



2 లో..

## జిల్లాను మాదక ద్రవ్యాల రహితంగా తీర్చిదిద్దాలి

**జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**



2లో...

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త: నేను గంజాయి వాడను అనే నినాదంతో ఈ నెల 14 నుండి వారం రోజుల పాటు నల్గొండ జిల్లాలో సామాజిక మాధ్యమాలు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా నల్గొండ జిల్లాను తీర్చిదిద్దడంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన మిషన్ పరివర్తన్ కార్యక్రమం కింద సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

## ఆగని దొంగతనాలతో ప్రజలు బెంబేలు

2 లో..



హుజుర్‌నగర్(గరిడేపల్లి) ఆగస్టు 12 ప్రభాతవార్త : హుజుర్‌నగర్ నియోజకవర్గంలో జరుగుతున్న వరుస దొంగతనాలు ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్నాయి.పోలీసులు పెట్రోలింగ్ పెంచినా.. ప్రత్యేక దృష్టి పెట్టినా... ఫలితం లేకపోవడంతో ఆగని దొంగతనాలు పోలీసులకు కునుకులేకుండా చేస్తున్నాయి.. దొంగతనాలను అరికట్టటంలో పోలీసులు విఫలమవుతుండటంతో ప్రజల్లో రోజురోజుకు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. గత రెండు నెలల కాలంలో హుజుర్‌నగర్ నియోజకవర్గంలోని హుజుర్‌నగర్, గరిడేపల్లి, నేరేడుచర్ల మండలాల్లో సుమారు 15 ఇండ్లలో దొంగలు దొంగతనాలకు పాల్పడ్డారు.తాళాలు వేసి ఉన్న ఇండ్లను గుర్తించి దొంగలు దొంగతనం చేస్తున్నారు. ఇప్పటివరకు బాధితుల ద్వారా అందిన సమాచారం మేరకు సుమారు 10 నుంచి 15లక్షల వరకు నగదు, 25తులాల బంగారు ఆభరణాలు, మరో 20 తులాల వెండి ఆభరణాలు దొంగలించారని తెలిసింది. జరిగిన ప్రతి దొంగతనంలో పాల్పడ్డవారు ప్రొఫెషనల్స్‌గా పోలీసులు అనుమానిస్తున్నారు.

**పోలీసులకు సవాలుగా మారిన వరుస దొంగతనాలు**

**పోలీసులకు చుక్కలు చూపిస్తున్న దొంగలు**

**రెండు నెలల్లో మూడు మండలాల్లో 10చోట్ల దొంగతనాలు**

**రెండు సార్లు తప్పించుకున్న దొంగలు**

**పెట్రోలింగ్ పెంచినా.. ఫలితం శూన్యం**

**సిసి కెమెరాలున్నా.. క్లూస్ టీంలు ఆధారాలు సేకరించినా...?**

# ఆగని దొంగతనాలతో ప్రజలు బెంబేలు

మొదటి పేజి తరువాయి...

గత రెండు నెలల కాలంలో హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని హుజూర్‌నగర్, గరిడేపల్లి, నేరేడుచర్ల మండలాల్లో సుమారు 15 ఇండ్లలో దొంగలు దొంగతనాలకు పాల్పడ్డారు.తాళాలు వేసి ఉన్న ఇండ్లను గుర్తించి దొంగలు దొంగతనం చేస్తున్నారు. ఇప్పటివరకు బాధితుల ద్వారా అందిన సమాచారం మేరకు సుమారు 10 నుంచి 15లక్షల వరకు నగదు, 25తులాల బంగారు ఆభరణాలు, మరో 20 తులాల వెండి ఆభరణాలు దొంగలించారని తెలిసింది. జరిగిన ప్రతి దొంగతనంలో పాల్పడ్డవారు ప్రొఫెషనల్స్‌గా పోలీసులు అనుమానిస్తున్నారు. దొంగతనాలపై బాధితుల నుంచి పిర్యాదులు తీసుకున్న పోలీసులు ఈ దొంగతనాలను నివారించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టారు. పెట్రోలింగ్ పెంచారు...కాని దొంగతనాలు జరగటం మాత్రం ఆగటం లేదు. ఈ దొంగలు ఒకేసారి మూడు నుంచి నాలుగు చోట్ల కనీసం రెండు కంటె ఎక్కువ చోట్ల దొంగతనాలకు పాల్పడుతున్నట్లు జరిగిన సంఘటనల ద్వారా తెలుస్తుంది.కొన్ని చోట్ల సిసి కెమెరాలు ఉన్నా...సంఘటన జరిగిన అనంతరం క్లూస్ టీంలు వచ్చి సేకరించిన ఆధారాలతో ఎటువంటి ప్రయోజనం ఏమిటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ఇది ఇలా ఉండగా ప్రొఫెషనల్ దొంగలు మాత్రమే ఇలాంటి దొంగతనాలు చేస్తారని ఒక పోలీసు అధికారి తెలిపారు. గత నెల గరిడేపల్లిలో ఒకే రోజు మూడు ఇండ్లలో దొంగతనం చేశారు. అంతకు ముందు అప్పన్నపేట గ్రామంలో దొంగతనానికి పాల్పడ్డారు. నేరేడుచర్ల పట్టణంలో కూడా ఒకేసారి రెండు చోట్ల దొంగతనాలకు పాల్పడ్డారు. గరిడేపల్లిలో ఒకసారి ఇద్దరు అగంతకులు అర్ధరాత్రి అనుమానస్పదంగా కనిపించడంతో స్థానికులు ఒకరు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకొని గాలించగా దొరకలేదు. అదే రోజు రాత్రి మూడు ఇండ్లలో చోరి చేయడం విశేషం. వారం రోజుల వ్యవధిలో గరిడేపల్లి మెయిన్‌రోడ్డు పక్కనే సాయిబాబా దేవాలయం వద్ద ఉన్న వెంచర్‌లోకి ఇద్దరు మోటర్ సైకిల్‌పై అనుమానస్పదంగా అర్ధరాత్రి తిరుగుతుండగా అప్పుడే పొలం వద్ద నుంచి వచ్చిన ఒక రైతు అనుమానించి ప్రశ్నించడంతో పరారయ్యారు. ఆసమయంలో 100కి పిర్యాదు చేసినప్పటికి పోలీసులు స్పందించకపోవడంతో దొంగలు పరారయ్యారు. గత రెండునెలల వ్యవధిలో నేరేడుచర్ల పట్టణంలో కూడా సుమారు ఆరు చోట్ల దొంగతనాలు జరిగాయి. ఇక్కడ కూడ తాళం వేసిన ఇళ్లను గుర్తించి దొంగలు చోరికి పాల్పడ్డారు. ఇక హుజూర్‌నగర్‌లో కూడా రెండు చోట్ల దొంగతనాలు జరిగాయి. ఇంత జరగుతున్న సమయంలో పోలీసులు పెట్రోలింగ్ పెంచామని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని,ఇళ్లకు తాళం వేసి ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు పోలీసులకు సమాచారం ఇవ్వాలని అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని గుర్తు తెలియని వ్యక్తులు కనిపించి అనుమానం వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని చెప్పినా కూడా దొంగతనాలు ఆగటం లేదు. దొంగతనాలు నివారించడంలో పోలీసులు విఫలమవుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. గరిడేపల్లి, నేరేడుచర్లలో శనివారం రాత్రి మళ్లీ దొంగతనం చోటుచేసుకోవటంతో దొంగలు పోలీసులకు సవాలు విసిరినట్లయ్యింది. శనివారం రాత్రి గరిడేపల్లి, నేరేడుచర్లలో జరిగిన సంఘటనలో, ఒక టివి, నగదు, బంగారు, వెండి ఆభరణాలు దోచుకెళ్లారు. గరిడేపల్లిలో ఎపీవి బంకు ఎదురుగా ఉన్న ఒక ఇంటిలో నెలరోజుల క్రితం దొంగతనం చేసిన ఇంటిలోనే మళ్లీ దొంగతనం చేశారు. మొదటిసారి నగదు, బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లటంతో జాగ్రత్త పడిన సదరు యజమాని ఎలాంటి నగదు, బంగారు వస్తువులు ఇంటిలో లేకుండా జాగ్రత్తపడి ఇంటికి తాళం వేసి బందువుల ఇంటికి వెళ్లగా ఈసారి జరిగిన దొంగతనంలో ఇంటిలో సుమారు 50వేల విలువగల ప్లాస్మా టివిని ప్యాకింగ్ చేసుకుని మరి తీసుకెళ్లారు. రెండు సార్లు ఒకే ఇంటిలో దొంగతనం జరగటంతో సదరు యజమాని లబోదిబోమంటున్నారు. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి నియోజకవర్గంలో దొంగతనాలు జరుగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. పోలీసులచే ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి నిఘా పెంచాలని, పెట్రోలింగ్ పోలీసులను కూడా పెంచాలని, డ్రంక్అండ్‌డ్రైవ్, ఫైన్‌లు వేయటం పట్ల చూపిస్తున్న శ్రద్ధ, దొంగతనాలు జరగకుండా చూడటంలో కూడా పోలీసులు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ప్రజలు కోరుతున్నారు.

# జిల్లాను మాదకద్రవ్యాల రహితంగా తీర్చిదిద్దాలి



మొదటి పేజి తరువాయి...

అన్ని రకాల వార్తలను ప్రజలకు వేగంగా తీసుకువెళ్లేది మీడియా మాత్రమేనని మాదక ద్రవ్యాల నియంత్రణలో మీడియా చాలా ముఖ్యమని అన్నారు. జిల్లాలోని కొన్ని గ్రామాలు, మున్సిపాలిటీలలో గంజాయిని వాడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, గంజాయితో పాటు మత్తు కలిగించే కొన్ని ట్యాబ్లెట్లను సైతం అక్రమంగా వాడుతున్నారని డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ లేకుండానే వాడుతున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. సినిమాలు, సమాన వయసున్న వారి వల్ల గంజాయి వాడకానికి ఒక కారణంగా గుర్తించినట్లు తెలిపారు. గంజాయి అనేది ఒక సామాజిక రుగ్మత అని దాన్ని రూపుమాపాల్సిన బాధ్యత ప్రతి ఒకరిపై ఉందని అన్నారు. ముఖ్యంగా యువతను, వారి కుటుంబాలను మేల్కోల్పాల్సిన అవసరం ఉందన్నారు. గడిచిన వారం రోజులుగా మాదక ద్రవ్యాల నిరోధంలో భాగంగా జిల్లాలో ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఇందులో భాగంగా మీడియాకు సైతం అవగాహన కల్పించేందుకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశామని తెలిపారు. ఆగస్టు 14 నుండి యూట్యూబ్‌లు, వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్‌లలో నేను గంజాయి వాడను అనే నినాదంతో సామాజిక మాధ్యమాల ద్వారా ముందుకు వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. అంతేకాక ప్రతి ఒక్కరూ నేను గంజాయి వాడను అనే డిపిని వాట్సాప్‌లలో ప్రదర్శించాలని కోరారు. గంజాయి నియంత్రణలో భాగంగా ప్రతివారం కొంతమందికి కౌన్సిలింగ్ ఇస్తున్నప్పటికి ఇంకా పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అందుకోసం అందరం గట్టిగా ఎదుర్కోన్నప్పుడే నియంత్రణ సాధ్యమతుందని ఇందుకు కలిసికట్టుగా పోరాటం చేయాల్సి ఉందని అన్నారు. గంజాయి వాడడం వల్ల కలిగే నష్టాలపై ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిల్లలకు, తల్లిదండ్రులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల కలిగే దుష్పరిణామాలపై గత వారం రోజులు ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఒకసారి గంజాయికి అలవాటు పడిన తర్వాత ఆ మత్తు వదలదని అందువలన ఎవరు గంజాయి వాడకుండా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. విద్య, వైద్యం, పోలీస్, ఎక్సైజ్, వ్యవసాయ తదితర శాఖల ద్వారా వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని గంజాయి వల్ల కలిగే నష్టాలను తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ వారం రోజుల్లో 120 మందికి కౌన్సిలింగ్ సైతం ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు. గంజాయి వినియోగించడం, రవాణా చేయడం తప్పేనని గంజాయి వినియోగించిన అమ్మిన ఆరు నెలల జైలు శిక్ష ఉంటుందని తెలిపారు. గంజాయి నుండి బయటపడిన వారికి జిల్లా కలెక్టర్ రీహాబిలిటేషన్ సెంటర్ ఏర్పాటుకు అంగీకరించడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఎక్కడ గంజాయి అమ్మిన, వాడిన, పండించిన తమ దృష్టికి తీసుకురావాలని ఆయన మీడియాను కోరారు. జిల్లాలోని మీడియాతో పాటు ప్రజలందరూ మత్తు పదార్థాలకు సంబంధించి టోల్ ఫ్రీ నెంబర్ 8712670266 కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎవరైనా సరే టోల్ ఫ్రీ నెంబర్‌కు తెలియజేయవచ్చని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో గంజాయి సాగు లేనప్పటికి వినియోగం జరుగుతుందని తెలిపారు. కామినేనిలో రెండు రిహాబిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా ఆయన వివరించారు. అంతకు ముందు సైకియాట్రిస్ట్ శివ గంజాయి వల్ల కలిగే నష్టాలు, గంజాయి తీసుకున్న వారి లక్షణాలు తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. గంజాయికి సంబంధించిన వార్తలపై జిల్లా పౌర సంబంధాల అధికారి యు.వెంకటేశ్వర్లు వివరించారు. అడిషనల్ ఎస్పీ రాములునాయక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పోట్ల శ్రీనివాసులు, ఎక్సైజ్ ఈఎస్‌బి చాణక్య తదితరులు మీడియా అవగాహన సదస్సుకు హాజరయ్యారు.

# ఊపందుకున్న వరి సాగు

మొదటి పేజి తరువాయి...

సూర్యాపేట జిల్లాలో 2024–25 సంవత్సరానికి గాను 6,34,400 ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేసేలా వ్యవసాయ శాఖ అధికారులు కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. పరిస్థితులకు అనుగుణంగా వరి 4,65,000 ఎకరాల్లో సాగు చేస్తారని అధికారులు భావిస్తున్నారు. మిగిలిన ఎకరాల్లో కంది, పెసర, జొన్న, మొక్కజొన్న, వేరుశనగ, పత్తి తదితర పంటలు సాగు చేయనున్నారు. ఈ మేరకు వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సూచనలు సలహాలు ఇస్తున్నారు. ఈ ఏడాది మెట్ట పంటల సాగుకు సరిపడా వర్షాలు కురవకపోవడంతో రైతులు బోర్లు బావులపై ఆధారపడి మెట్ట పంటల సాగుకు శ్రీకారం చుట్టారు. గత సంవత్సరం కూడా ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. కొందరు రైతులు వరి సాగు చేయకుండానే భూములను ఖాళీగా ఉంచారు. దీంతో వ్యవసాయంపై ఆధారపడిన రైతులు అనుకొని పరిస్థితులను ఎదుర్కొన్నారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఆశించిన పంట దిగుబడి రాక పెట్టిన పెట్టుబడి పూడక అప్పుల పాలయ్యారు. గత సంవత్సరం రైతులు తీవ్ర గడ్డు పరిస్థితులను ఎదుర్కొన్నారు.సూర్యాపేట జిల్లాలో ఈ సంవత్సరం ఇప్పటివరకు 2,35,000 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగుచేసినట్లు అధికారులు పేర్కొన్నారు. వరి 1,50,000 ఎకరాల్లో, పత్తి 77,154 ఎకరాల్లో, పెసర 2,334 ఎకరాల్లో, కంది 1,140 ఎకరాల్లో వేరుశనగ 175, చెరుకు 40, పచ్చి రొట్టె 4,073, మొక్కజొన్న 26, ఇతర పంటలు 60 ఎకరాల్లో సాగు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. గత ఆశించిన వర్షాలు లేకపోయినప్పటికీ బోర్లు, బావుల కింద వరి సాగు చేశారు. ఈ వానాకాలంతో పోలిస్తే గత వానాకాలంలో సుమారు నాలుగు లక్షల ఎకరాల వరకు వివిధ పంటలు ఈ సమయానికి సాగు చేసినట్లు అధికారులు అంటున్నారు. ప్రస్తుతం పరిస్థితులను గమనిస్తే తక్కువ ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగు చేసినట్లు స్పష్టం అవుతుంది. ఎస్సారెస్పీ ఆయకట్టు నీటి విడుదలపై నేటికీ స్పష్టత వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. లేనిపక్షంలో వేల ఎకరాలు సాగుకు నోచుకోకుండా బీడ్లుగా ఉంటాయి. ఈ క్రమంలో రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది. సూర్యాపేట జిల్లాలో సాగర్ ఎడమ కాలువ నీరు, మూసి నీటి విడుదలతో వ్యవసాయ పనులు జిల్లాలో ముమ్మరం చేశారు. ఇది ఇలా ఉండగా నల్లగొండ జిల్లాలో కూడా వానాకాలం వరితో పాటు వివిధ రకాల పంటలు సాగు చేస్తున్నారు. సాగర్ ఎడమ కాలువ నీరు విడుదల కావడంతో నలగొండ జిల్లాలో కూడా వ్యవసాయ శాఖ అధికారులు రూపొందించి కార్యాచరణ ప్రణాళిక ప్రకారం వ్యవసాయ పనులు వేగవంతమయ్యాయి. రైతులంతా నాట్లు వేసి పనుల్లో నిమగ్నం అయ్యారు. నాలుగైదు రోజుల్లో నాట్లు వేసే కార్యక్రమం పూర్తి కానుంది. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎరువులను సరిపడా అందుబాటులో ఉంచామని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. సూర్యాపేట జిల్లాలో ఎరువుల కొరత లేదని వ్యవసాయ శాఖ జిల్లా అధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వము రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం నేటికీ జమ చేయలేదు. దీంతో సన్న చిన్న కారు రైతులు వానాకాలం వ్యవసాయ పనులకు పెట్టుబడి పెట్టాలంటే ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. పెట్టుబడి సాయం కోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వము ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి రైతు భరోసా అమలుపై అభిప్రాయ సేకరణ చేపట్టిన సంగతి తెలిసిందే. అభిప్రాయ సేకరణలో ఎక్కువ మంది రైతులు పది నుంచి పది ఎకరాలలోపు వారికి మాత్రమే రైతు భరోసాలో భాగంగా పెట్టుబడి సాయం అందజేయాలని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం నుండి స్పష్టత రావలసి ఉంది. ఈ వానాకాలంలో జిల్లాలో ఎక్కువ శాతం మంది రైతులు సన్నాల సాగుపై దృష్టి సారించారు. ప్రభుత్వము సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించిన నేపథ్యంలో రైతులు కూడా ఎక్కువ శాతం సన్నాలు మాత్రమే సాగు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా వరి మద్దతు ధర పెంచిన సంగతి తెలిసిందే. వ్యవసాయ శాఖ అధికారులు కూడా రైతులకు తగిన సూచనలు, సలహాలు ఇస్తూ వరి సాగులో తీసుకోవాల్సిన మెలకువలను వివరిస్తున్నారు. జిల్లాలో పలుచోట్ల శ్రీవారి సాగు పద్ధతిలో వరి సాగు చేస్తున్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించవచ్చని అధికారులు సూచించడంతో శ్రీవారి సాగును కూడా రైతులు అనుసరిస్తున్నారు.



# ప్రజావాణికి

## జిల్లా అధికారులు హాజరు కావాలి

మొదటి పేజి తరువాయి...

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కలెక్టరేట్‌లోని అన్ని శాఖల సిబ్బంది వివరాలను బయోమెట్రిక్ హాజరులో నమోదు చేసేవిధంగా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లకు సంబంధించి ఆయా శాఖల పరిధిలో ఏర్పాటు చేసే శకటాలు, స్టాల్స్ వివరాలు, స్పీచ్ కాపీ కొరకు నోట్స్ సోమవారం సాయంత్రం లోపు అందజేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. దివ్యాంగులు బైరెడ్డి పార్వతమ్మ, ఐతగాని రామానుజమ్మ నడవడానికి చాలా ఇబ్బందిగా ఉందని కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకొనగా వెంటనే కలెక్టర్ స్పందించి డీడబ్ల్యూ నర్సింహా ద్వారా చంక కర్రలు వారికి అందజేశారు. ప్రజావాణిలో భూ సమస్యలపై 30 దరఖాస్తులు, డిపిఓ 14, ఆర్‌డిఓ 1న, ఇతర శాఖలకు సంబంధించి 35, మొత్తం 89 దరఖాస్తులు అందాయని సంబంధిత శాఖలకు తదుపరి చర్యలకై పంపించడం జరిగిందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీసీఈఓ అప్పారావు, డిపిఓ యాదగిరి, డిఎంహెచ్ఓ కోటాచలం, డీఈఓ అశోక్, డిడబ్ల్యూఓ నరసింహారావు, సంక్షేమ అధికారులు శంకర్, లత, వివిధ శాఖల అధికారులు, అర్జిదారులు తదితరులు పాల్గొన్నారు.

# యువతని విద్యార్థులను దేశభక్తులు మార్చడమే లక్ష్యం

*బీబీనగర్, ఆగస్టు 12 ప్రభాతవార్త*

భారతీయ జనతా పార్టీ యువమోర్చా కొండమడుగు గ్రామశాఖ ఆధ్వర్యంలో డా॥ బాబా సాహేబ్ అంబద్కేర్ విగ్రహానికి సోమవారం శుభ్రంగా శుద్ధి చేసి పాలాబిషేకం చేసి పూలమలాలతో అలంకరించారు. ఈ సందర్భంగా బిజెవైఎం జిల్లా ఉఆపధ్యక్షులు హర్ ఘర్ తిరంగా యాత్ర జిల్లా కన్వీనర్ భువనగిరి సందానందంగౌడ్ మాట్లాడుతూ ప్రధాని మోడీ పిలుపు మేరకు విగ్రహా శుద్ధి కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. యువతలో విద్యార్థుల్లో దేశభక్తి పెంపొదించే జాతీయ వాదులుగా మార్చే దేశ అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపు నిచ్చారు. ఆగస్టు 15 వరకు వీధిలో గ్రామాల్లో ఉన్నటువంటి స్వతంత్ర్య సమరయోధుల విగ్రహాల శుద్ధి కార్యక్రమం మండలంలో నిర్వహించడం జరుగుతండుదని, అదే విధంగా ప్రజలు దేశభక్తులుగా మార్చే లక్ష్యంగా ఘర్ గర్ తిరంగా యాత్ర కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి



పాండురంగం, యువమోర్చా మండల అధ్యక్షులు కసగోని వంశీగౌడ్, కొండమడుగు బూత్ అధ్యక్షులు మంద శ్రీశైలం, బర్మ గణేష్, నాయకులు కడెం సాయి, ప్రసాద్, కురుమిళ్ల భాను, జల్లి సాయి దత్త, పంజాల వంశీ, కోతి ప్రదీప్, గ్రామ ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులున్నారు.

# స్వాతంత్ర్యం ఉద్యమంలో ఏఐఎస్ఎఫ్ కీలక పాత్రః సంఘం జిల్లా అధ్యక్షులు



*హాలియా, ప్రభాతవార్త. అగస్టు 12ః*

భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఏఐఎస్ఎఫ్ కీలక పాత్ర పోషించిందని ఏఐఎస్ఎప్ నల్లగొండ జిల్లా ఉపాధ్యాక్షులు రమావత్ శోభన్‌బాబు అన్నారు. సోమవారం హాలియాలో ఏఐఎస్ఎఫ్ 89వ అవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏఐఎస్ఎప్ జెండాను అవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్యం రాక పూర్వమే దేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘంగా ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో నగరంలో భగత్‌సింగ్, రాజ్‌గుర్, సుఖ్‌దేవ్, అజాద్ ఎందరో వీరుల అశయ సాధన కోసం బాబ్రుద్దీన్, బాస, ప్రేమ్‌నారాయణ భార్గవ్‌ల నాయకత్వాన 1936 అగస్టు 12 ఏఐఎస్ఎఫ్ అవిర్భవించిందన్నారు. మలిదవ తెలంగాణ పోరాటం, సంక్షేమ, గురుకుల, హాస్టళ్ల సమస్యలపై విద్యా వ్యతిరేక విదానాలు అవలంభిస్తున్న పాలకులపై అలుపెరగని సమరశీల పోరాటాలు చేసి దేశంలో ఎన్నో విజయాలు సాధించిన ఘనత ఏఐఎస్ఎఫ్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో సంఘం నియోజకవర్గ నాయకులు రుపావత్ విష్ణునాయక్, మండల నాయకులు సంతోష్, శ్రీరామ్, సిద్దు, అఖల్, జగన్, చరణ్, గణేష్, మదు, అశోక్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జవాన్ మహేష్ జ్ఞాపకార్థం నోట్‌బుక్స్ పంపిణీ

*హాలియా, ప్రభాతవార్త. అగస్టు 12ః*




అమరవీర జవాన్ ఈరేటి మహేష్ జ్ఞాపకార్థం అమీర్‌అలీ పౌండేషన్ అద్వర్యంలో అనుముల మండలం మదారిగూడెం గ్రామంలోని ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో చదివే విద్యార్థులకు నోట్‌బుక్స్, కంబాక్స్‌లను సోమవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా పేరూరు దేవస్థానం చైర్మన్ రిక్కల కొండారెడ్డి మాట్లాడుతూ చిన్న వయస్సులోనే ఈరేటి మహేష్ దేశ సేవ కోసం అర్మీలో చేరడం దురదుష్టవవాత్తు అక్కడి వాతావరణం అను కూలించక మృతి చెందారని అత్మకు శాంతి కలగాలని కోరారు. అమీర్ అలీ పౌండేషన్ నిర్వాహకులు విద్యార్థులకు నోట్ బుక్స్ కంబాక్స్‌లను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ప్రదానోపాద్యాయులు వీరాసింగ్, పౌండేషన్ నిర్వాహకులు అమీర్‌అలీ, పార్వతమ్మ, సైదులు, రావుల వెంకటేశ్వర్లు, నజీర్, పాష, పోషం శ్రీనివాస్, సర్వర్, జానీ, కట్ట మనోర్, చెన్ను నర్సింహారెడ్డి, కట్టా మధు, శ్రీను, జానీ, జాంగీర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి మత్తులో యువకుడి వీరంగం

*చింతపల్లి,12ఆగస్టు,ప్రభాతవార్త:*



చింతపల్లి మండలం కురంపల్లి గ్రామంలో గంజాయి మత్తులో ఒక యువకుడు వీరంగం చేసి ఒకరిని గాయపరిచిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే... కురంపల్లి గ్రామానికి చెందిన వారాల వెంకటయ్య తనకున్న మేకల మందలో ఒక మేక తప్పిపోవడంతో వెతుకుతన్న క్రమంలో అకారణంగా ఒక వ్యక్తి గంజాయి మత్తులో తనపై దాడి చేసి గాయపరిచినట్లు తెలిపాడు. తనపై దాడి చేస్తున్న క్రమంలో గ్రామస్తులు, వారి కుటుంబ సభ్యులు అడ్డుకున్నా గంజాయి మత్తులో వారిపై కూడా దాడి చేసినట్లు వెంకటయ్య తెలిపాడు. గతంలో కూడా ఇతనిపై ఇలాంటి ఫిర్యాదులపై కేసులు నమోదు అయినట్లు తెలిపాడు. పోలీస్ అధికారులు స్పందించి తనపై జరిగిన దాడికి కురంపల్లి గ్రామంఓ పూర్తి విచారణ జరిపి న్యాయం చేయాలని బాధితుడు కోరాడు.

# పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్య



**అడ్డగూడూరు ప్రభాతవార్త:** మండలంలోని కంచనపల్లి గ్రామానికి చెందిన భాషబోయిన కవిత(30) ఆత్మహత్యకు పాల్పడింది. సోమవారం ఉదయం ఇంట్లో గుర్తు తెలియని పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో ఆమెను ఆసుపత్రికి తరలించగా పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి సోదరుడు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# రైలు ఢీకొని వ్యక్తి మృతి

*మిర్యాలగూడ, అగస్టు 12 ప్రభాతవార్త*



రైలు ఢీకొని గొర్రెలకాపరి మృతి చెందిన ఘటన సోమవారం మిర్యాలగూడ మండలం వాటర్‌ట్యాంక్‌తండా సమీపంలో చోటు చేసుకుంది. రైల్వే ఎస్ఐ సాలకమ్మ తెలిపిన వివరాల ప్రకారం రాఘవపురంతండాకు చెందిన రమావత్ పాండు(60) గొర్రెలు మేపుతుండగా అదే సమయంలో వెళ్తున్న శబరి ఎక్స్‌ప్రెస్ వెనుక నుండి బలంగా ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. మృతదేహాన్ని ఏరియా అసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేసుకున్నట్లు తెలిపారు.

## నేరాలు-దారుణాలు

# గుర్తు తెలియని మృతదేహం లభ్యం

*చింతపల్లి,12ఆగస్టు,ప్రభాతవార్త:*



గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన చింతపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. చింతపల్లి ఎస్ఐ యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం చింతపల్లి మండలం ప్రశాంతపురి తండా హైద్రాబాద్-నాగార్జునసాగర్ హైవే కేతావత్ చంద్రు తండ్రి రెడ్యా వ్యవసాయ వరిపొలంలో సుమారు 25నుండి30 సంవత్సరాల వయసు కలిగిన ఒక మగ వ్యక్తి ఎలాంటి గాయాలు లేకుండా చనిపోయి ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. మరణించిన వ్యక్తి కుడి చేతిపైన యాదవ్ జీ అని టాటు ఉన్నదని, ప్రశాంతపురితండా గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ కేతావత్ లచ్చిరాం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతునికి సంబందించి ఆవాళ్లు తెలిసినవారు 8712670230, 8712670156 నెంబర్లను సంప్రదించాలని ఎస్ఐ యాదయ్య తెలిపారు.

# అప్పుల తీరవనే బాధతో రైతు ఆత్మహత్య

*పెద్దవూర, ఆగస్టు 12 ప్రభాతవార్త:*



మండలంలోని చింతపల్లి తండాకు చందిన జటావత్ కృష్ణ(40) అను అతను గ్రామంలో ఉంటూ తనకు గల వ్యవసాయ భూమిని సాగు చేసుకుంటు ఉంటున్నారు. తన భూమిలో పంట సాగుకోసం, బత్తాయి తోటలో నీటి వసతి కోసం సదరు కృష్ణ బోర్లు వేయించగా అట్టి బోర్లలో నీరు పడకపోవడంతో పంట ఎండి పోవడానికి వచ్చింది. వ్యవసాయం కోసం తెచ్చిన అప్పుల పెరిగిపోయాయి. అప్పుల తీరవనే బాధతో సదరు కృష్ణ 12వ తేదీన ఉదయం 9గంటల సమయంలో ఇంటి నుండి వెళ్లి పురుగుల మందు తాగి పెద్దగూడెం స్టేజీ వద్ద ఉండగా కుటుంబ సభ్యులకు విషయం తెలియగా అతని చికిత్స నిమిత్తం సాగర్ ఆసుపత్రికి తరలించి లోపు చనిపోయినాడు. మృతునికి భార్య ఇద్దరు అబ్బాయిలు, ఒక అమ్మాయి సంతానం కలరు. మృతుని భార్య జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేశామని ఎస్ఐ వీరబాబు తెలిపారు.

# లారీ,కారు ఢీ: ఒకరు మృతి





**మిర్యాలగూడ, అగస్టు 12 ప్రభాతవార్త** అదుపు తప్పిన కారు డివైడర్‌ను దాటి ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టడంతో అక్కడికక్కడే ఒకరు మృతి చెందిన ఘటన సోమవారందామరచర్ల మండలంలోని వీరభద్రపురం శివారులో చోటు చేసుకుంది. వాడపల్లి ఎస్ఐ ఇరుగు రవి తెలిపిన వివరాల ప్రకారం హైద్రాబాద్ మహానగరంలోని ఖైరతాబాద్‌కు చెందిన అదిపూడి శ్రీనాథ్(40) తన కారులో గుంటూరు నుండి హైద్రాబాద్ వెళ్తున్న క్రమంలో ఎస్సార్‌బంక్ సమీపంలో వాహనం అదుపు తప్పి డివైడర్‌ను దాటుకొని ఎదురుగా గుంటూరు వైపు వెళ్తున్న లారీని బలంగా ఢీకొట్టడంతో చేతులు తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుని భార్య సింధు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవి తెలిపారు.

# పాఠశాలలకు ఉచిత విద్యుత్

*నడిగూడెం,ఆగష్టు12,ప్రభాతవార్త :*

ప్రభుత్వ పాఠశాలకు ఉచిత విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రతి నెల స్థాయిని బట్టి ఒక్కొక్క పాఠశాలకు రూ.500ల నుంచి రూ.2వేల వరకు ఉచిత బిల్లుల భారం తగ్గనుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గతంలో ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్‌ను అందజేస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో ఉచిత విద్యుత్‌పై దృష్టి సారించారు. ప్రాథమిక పాఠశాలల్లో రెండు, మూడు గదులు మాత్రమే ఉంటాయి. ఉన్నత పాఠశాలల్లో గదుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. పెద్దగా విద్యుత్‌ను కూడా ఉపయోగించరు. పాఠశాలల్లో లైట్లు, ఫ్యాన్‌లు మినహాయిస్తే మిగిలిన వాటిని వినియోగించరు. ఈ నేపథ్యంలో కొన్ని నిబంధనలను ప్రవేశపెట్టి అందుకు అనుగుణంగా ఉచిత విద్యుత్‌ను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. పలు పాఠశాలల్లో మినరల్ వాటర్ ప్లాంట్‌లు కూడా ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 978 పాఠశాలలతో పాటు వివిధ సొసైటీల ఆధ్వర్యంలో కొనసాగే 23 గురుకులాలకు ఉచిత విద్యుత్ సౌకర్యాన్నికల్పించనున్నారు. ఆయా పాఠశాలలకు సంబంధించి వివరాలను ఇప్పటికే అధికారులు తీసుకున్నారు. కొద్ది రోజుల్లో ఉచిత విద్యుత్‌ను అమలు చేయనున్నారు. పెద్దగా బిల్లులు రావు. రూ.2వేల లోపే బిల్లులు వస్తున్నందున ప్రభుత్వం ఉచిత విద్యుత్‌ను అందించేందుకు చర్యలు తీసుకుంటుంది. అంతేకాకుండా పాఠశాలల నిర్వహణకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఒక్కొక్క పాఠశాలకు రూ.10వేల నుంచి రూ.80వేల వరకు నిధులు మంజూరు చేస్తుంది. కొన్ని పాఠశాలల్లో ఈ నిధులు విద్యుత్ బిల్లులు చెల్లించేందుకు సరిపోతున్నాయి. ముఖ్యమంత్రి నిర్ణయం మేరకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పిస్తే పాఠశాలల అవసరాలకు మంజూరు చేసే గ్రాండ్స్‌ను ఇతర అభివృద్ధి పనులకు కేటాయించవచ్చు. ఇష్టానుసారంగా విద్యుత్‌ను వాడుకోకుండా పరిమితంగా ఉపయోగించుకుంటే ప్రతి ఒక్కరికి ఉచిత విద్యుత్ సౌకర్యం కలగనుంది. త్వరలో విద్యుత్‌భారం తొలగనుంది. ప్రధానోపాధ్యాయుల కష్టాలు తీరనున్నాయి.




## గ్రంథాలయాలను వినియోగించుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలి

*కోదాడ ప్రభాతవార్త:*



కళాశాలలో గ్రంథాలయ సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని కెఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నిర్మల పేర్కొన్నారు. ఫాదర్ ఆఫ్ లైబ్రరీ సైన్సెస్ ఇన్ ఇండియా డాక్టర్ రంగనాథన్ 132వ జయంతిని పురస్కరించుకొని సోమవారం కళాశాలలో నిర్వహించిన నేషనల్ లైబ్రేరియన్స్ డే వేడుకలలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత కాలమాన పరిస్థితులలో విద్యార్థులు సోషల్ మీడియా పట్ల మక్కువ పెంచుకొని కాలాన్ని వృధా చేస్తున్నారన్నారు. సోషల్ మీడియాతో కాలక్షేపం చేయకుండా విద్యార్థులు కళాశాలలోని లైబ్రరీ సదుపాయాన్ని డిజిటల్ లైబ్రరీలను వినియోగించుకున్నట్లయితే తాము అనుకున్న లక్ష్యాలను సాధించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రతి విద్యార్థి ఆ దిశగా ప్రయత్నించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల లైబ్రేరియన్ యాకోబు, అధ్యాపకులు అప్పారావు, సైదిరెడ్డి రఫీ, సత్యవాణి, ఫ్రాన్సిస్ సైదులు, శ్రీలత, భవాని రమా, ఇస్మాయిల్, విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

*కోదాడ ప్రభాతవార్త:*



వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిభుబ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అనంతగిరి ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ రంజిత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం అనంతగిరి వైద్యశాల పరిధిలోని నల్లబండగూడెం గ్రామంలో ఫీవర్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ వ్యక్తిగత పరిశుభ్రతను నిర్వహించుకోవడంతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మురుగునీరు, బురద నీరు నిల్వలు ఉన్నట్లయితే దోమలు పెరిగే అఅవకాశం ఉండి విష జ్వరాలు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. దోమలు కుట్టకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈవో ఉపేందర్, పీహెచ్ఎన్ అనంతలక్ష్మి సూపర్వైజర్ ఉమా మహేశ్వరి, యాతాకుల మధుబాబు, నరసింహ, పరమేశ్వరి, గోపమ్మ, గ్రామ కార్యదర్శి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

*నడిగూడెం,ఆగష్టు12,ప్రభాతవార్త :*



సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండి నివారణ చర్యలను చేపట్టాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సయ్యద ఇమామ్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సీజనల్ వ్యాధులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాలలో వర్షాకాలంలో పలురకాల వ్యాధులు వ్యాపిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నందున నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. వైద్యశాఖ అధికారులు గ్రామాలలో వైద్యశిభిరాలను నిర్వహించి వ్యాధులు ప్రబలకుండా చూడాలన్నారు. గ్రామాల్లో దోమల నివారణ మందులను పిచికారి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి లక్ష్మీప్రసన్న, విద్యాసాగర్, హరినాథ్, పంచాయతీ కార్యదర్శులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## చివరి భూములకు నీరు అందేలా చూడాలి

*నడిగూడెం,ఆగష్టు12,ప్రభాతవార్త :*

సాగర్ ఎడమ కాలువ చివరి భూములకు నీరు అందేలా చూడాలని రైతులు కోరుతున్నారు. మండల పరిధిలోని ఆయకట్టు గ్రామాల్లో వరినాట్లు ముమ్మరంగా వేస్తున్నందున చివరి భూములకు నీరు చేరేలా చూడాలని కోరుతున్నారు. ఎల్34,35,36, ఆర్9 ఎత్తిపోతల పథకాల నుంచి చివరి భూములకు నీరు చేరడం లేదంటున్నారు. లోపాలను సవరించి చివరి భూములకు అందేలా చూస్తే ప్రయోజనం కలుగుతుందని రైతులు పేర్కొంటున్నారు. అదేవిధంగా మేజర్ కాలువల నుంచి కూడా చివరి భూములకు నీరు అందాలంటే మేజర్ కాలువల మరమ్మత్తులు పటిష్టంగా ఉండాలంటున్నారు. ఈ వానాకాలంలో అదునులో సాగర్ ఎడమ నీరు విడుదల చేసినందున చివరి భూములన్నింటికి నీరు అందినప్పుడే అనుకున్న లక్ష్యం నెరవేరుతుంది. మండలంలోని రామాపురం, రత్నవరం, సిరిపురం, వల్లాపురం, శ్రీరంగాపురం, తదితర గ్రామాలలో సాగర్ ఎడమ కాలువ మేజర్ కాలువల కింద వానాకాలం వరిసాగుచేశారు. పలు చోట్ల చివరి భూములకు నీరు అందని పరిస్థితి నెలకొన్నందున అధికారులు స్పందించాలని రైతులు కోరుతున్నారు.

## ఎర్రజెండా పక్షాన నిలబడ్డ ముంత దశరధ

*మునగాల ప్రభాతవార్త:*



నిరంతరం పార్టీ కోసం ఎర్రజెండా పక్షాన నిలబడి గొప్ప నాయకుడు మంత దశరధ అని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమట్ల వెంకటేశ్వరరావు కొనియాడారు. సోమవారం కొక్కిరేణి గ్రామంలో సీపీఎం నాయకులు ముంతా దశరధ సంస్మాన సభ సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి నందిగామ సైదులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దశరధ మరణం సీపీఎం పార్టీకి తీరనిలోటని అన్నారు. ముందుగా వారి చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఈ కార్య క్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దేవర వెంకటరెడ్డి, ఎం.ముత్యాలు, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎస్‌కే.సైదా, రావుల పెంట వెంకన్న, రావులపెంట బ్రహ్మం, రేఖ లింగయ్య పాల్గొన్నారు.

## పండుగలు మతసామరస్యానికి ప్రతీక

*మునగాల ప్రభాతవార్త:*

పండగలు మతసామరస్యానికి ప్రతీకని ఎస్సై ప్రవీణ్ కుమార్ అన్నారు. నరసింహపురం గ్రామాల్లో ముత్యాలమ్మ పండుగ కార్యక్రమానికి హాజరై ఆయన మాట్లాడుతూ.. ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని, సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించాలని అన్నారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రవీణ్ కుమార్‌ను గ్రామస్తులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త వేమూరి సత్యనారాయణ, గ్రామ పెద్దలు బొమ్మ చిన్న వెంకన్న, వీరబోయిన రామయ్య, అల్లి చిన్న రామయ్య, అల్లి కనకారావు, రేవూరి వెంకటేష్, వీరబోయిన నాగరాజు, కేశబోయిన బాలు, బుద్ధి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*మునగాల ప్రభాతవార్త:*



దేశవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలలో అలుపెరగని ఉద్యమాలు నిర్వహించి స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న ఏకైక విద్యార్థి సంఘంగా ఏఐఎస్ఎఫ్ ది అగ్రస్థానం అని ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి సీహెచ్ సీతారాం అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి జి.శివ జెండాని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు ఎం.యశ్వంత్, ముస్తఫా, గోపి, బుచ్చిబాబు, శివ తదితరులు పాల్గొన్నారు.


## జయమ్మ మృతి పట్ల సంతాపం



**నార్కట్‌పల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త** పట్టణ కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారి దాచేపల్లి రవీందర్ మాతృమూర్తి విశ్రాంత ఉపాధ్యాయులు దేచేపల్లి రంగయ్య భార్య దాచేపల్లి జయమ్మ సోమవారం ఉదయం ఆనారోగ్యంతో అకాల మరణం చెందారు.ఆమె మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ జయమ్మ పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య మరియు స్థానిక నాయకులు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. నివాళులు అర్పించిన వారిలో మేకల రాజిరెడ్డి, పసునూరి శ్రీనివాస్, మండల ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సియం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణి

రామన్నపేట, ఆగస్టు12 (ప్రభాతవార్త



సి.యం రిలీఫ్‌ఫండ్ లబ్ధిదారులకు సోమవారం స్థానిక రహదారి బంగ్లా ఆవరణలో నాయకులు జినుకల ప్రభాకర్, కాంగ్రేస్ పట్టణ అధ్యక్షులు ఎం.డి జమీరుద్దీన్‌లు అందజేశారు. ప్రభుత్వం మంజూరే చేసిన 2లక్షల 74వేల రూపాయల చెక్కులను వారు పంపిణీ చేసి మాట్లాడారు. ఆపద సమయాల్లో ప్రైవేటు ఆసుపత్రుల్లో, కార్పోరేట్ ఆసుపత్రుల్లో చికిత్స తీసుకున్న బాదితులు సి.యం సహాయనిధికి ధరఖాస్తు చేసుకోవాలని మెరుగైన వైద్యానికి అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. వారి వెంట నాయకులు వనం చంద్ర శేఖర్, జెల్లా వెంకటేశం, రామిని రమేష్, నాసర్, ఎం.డి అక్రం, సుధా కర్, సాల్వేరు లింగం, మోటె రమేష్, అజార్, మజీద్, ప్రవీణ్ పాల్గొన్నారు.

# మాదిగల విజయ దండోరాను జయప్రదం చేయండి

రామన్నపేట, ఆగస్టు12 (ప్రభాతవార్త



ఈ నెల 13న తలపెట్టిన మాదిగల విజయ దండోరాను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఈర్లపల్లి మల్లయ్యమాదిగ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని సుభాష్ సెంటర్‌లో మల్లయ్య సంఘం నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ సాధించి ఢిల్లీ నుండి హైదరాబాద్‌కు మొదటిసారిగా వస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగకు ఘన స్వాగతం పలికేందుకు ఈ విజయ దండోరాను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. యావత్ మాదిగజాతి మొత్తం ప్రతీ గ్రామంనుండి ఈ దండోరాకు హాజరుకావాలన్నారు. ఈ కార్య క్రమంలో నకిరేకంటి నాగరాజు, నల్ల స్వామి, నకిరేకంటి సతీష్, కక్కిరేణి రవీందర్, గాదె శ్రీను, చినలచ్చు చంద్రయ్య, కక్కిరేణి పాపయ్య పాల్గొన్నారు.

# బీసీ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నాగరాజు

హాలియా, (ప్రభాతవార్త. ఆగస్టు 12:



జాతీయ బీసీ యువజన విభాగం నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా హాలియాకు చెందిన గద్దె నాగరాజును నియమించారు. ఈసందర్భంగా జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య నియామక పత్రాన్ని అందజేసి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బీసీలదే అధికారమని బీసీ సమస్యల మీద ప్రతి రోజు పోరాటం చేయాలని బీసీలందరిని రాజకీయంగా సమీకృతం చేసి ఐక్యంగా పోరాటాలు చేస్తేనే రాజ్యాధికారం సాధ్యమవు తుందని తెలిపారు. నాగరాజు ఎంపిక పట్ల పలువురు అభినందించారు. కార్యక్రమంలో నీలం వెంకటేశం, ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ చైర్మన్ రాజునేత, సంఘం నాయకులు గుజ్జా కృష్ణ, రామకృష్ణ, మహేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజం కోసం పాటుపడాలి : ఎస్ఐ లక్ష్మయ్య

చౌటుప్పల్, ఆగస్టు 12 (ప్రభాతవార్త




చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో విపంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గంజాయి, మత్తు పదార్థాల డ్రగ్స్ నియంత్రణపై 350 మంది విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఎం.లక్ష్మయ్య విద్యార్థులకు మత్తు పదార్థాలు, డ్రగ్స్ రహిత సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరు పాటు పాడలన్నారు. సమాజంలో నిషేధిత డ్రగ్స్‌ను విక్రయిస్తే తమకు వెంటనే సమాచారం అందించాలన్నారు. విపంచి ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డా॥కాటం రాజు, విపంచి ఫౌండేషన్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ బురుగు గోపి కృష్ణ అధ్యాపకులు చింతల నాగయ్య, రవి, షీ టీం సిబ బృంది మమత, అన్నపూర్ణ, యోగా గురువు ఆంజనేయులు, హెచ్ఈటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో హర్ గర్ తిరంగా యాత్ర

చౌటుప్పల్, ఆగస్టు 12 (ప్రభాతవార్త




బిజెపి మహిళా మోర్చా జిల్లా కమిటీ అధ్యక్షురాలు మాధురిచంద్ర ఆధ్వర్యంలో సోమవారం హర్ గర్ తిరంగా యాత్రలో భాగంగా మహిళా కార్యకర్తచే మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వలిగొండ చౌరస్తా నుంచి స్థానిక గాంధీ పార్కు వరకు ర్యాలీ నిర్వహించి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ నెల 15వ వరకు ఈ యాత్ర నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు రేవెళ్లి స్వప్న, జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీ, లక్కాకుల మాధవి, రంగా రేఖ, నూనె మాధవి, ప్రధాన కార్యదర్శి బూరుగు రాణి, రమణగోని దీపిక, తడక సురేఖ, ఊడుగు విజయలక్ష్మీ, కడారి కల్పన, గోశిక నీరజ, బూరుగు లాస్య, మందుల లక్ష్మీ, చింతకింది కీర్తి, రమ్య, మౌనిక, సునిత దితరులున్నారు.

# చౌటుప్పల్ జెడ్పీ ఉన్నత పాఠశాలకు క్రీడా సామాగ్రి అందజేత

చౌటుప్పల్, ఆగస్టు 12 (ప్రభాతవార్త



చౌటుప్పల్‌లోని జెడ్పీ ఉన్నత పాఠశాల గ్రంధాలయానికి 1980 వివిహెచ్ఎస్ ముఠంపల్లి స్నేహితుల సౌజన్యంతో దేవరపల్లి వీరారెడ్డి, బండారు శాంతకుమారి, తీగల రాంరెడ్డి, నవనీతమ్మల జ్ఞాపకార్థం, స్టైనిస్‌లాస్‌రెడ్డి గారల దాతృత్వంతో రూ.40 వేల విలువచేసే క్రీడా సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కర్నె శివకుమార్, సీనియర్ జీవశాస్త్ర ఉపాధ్యాయులు బి.జయరాజ్ తదితరులున్నారు.




# బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శిగా ఎర్ర బిక్షపతి

దేవరకొండ, ఆగస్టు 12, (ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శిగా మండలంలోని కొండభీమనపల్లి గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు ఎర్ర బిక్షపతిని నియమిస్తూ ఆ విభాగం జిల్లా అధ్యక్షులు పెరిక ముని కుమార్ సోమవారం నియామక పత్రాన్ని బిజెపి జిల్లా కార్యాలయంలో పలువురు పార్టీ నాయకుల సమక్షంలో అందించారు. ఈ సందర్భంగా ఎర్ర బిక్షపతి మాట్లాడుతూ బిజెపి పార్టీ అప్పజెప్పిన బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి బాధ్యతను పార్టీ కోసం కష్టపడి పనిచేసిన పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ మండలం, జిల్లా స్థాయిలో బిజెపి ఎస్సీ మోర్చా బలోపేతం చేస్తానని తెలిపారు. నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా బిజెపి నాయకులకు, దళిత మోర్చా నాయకులకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# డ్రగ్స్ అలవాటుతో జీవితాలు నాశనం చేసుకోవద్దు: ఎక్సైజ్, సివిల్ సీఐలు

హాలియా, (ప్రభాతవార్త. ఆగస్టు 12:




డ్రగ్స్ వాడి యువకులు తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని హాలియా ఎక్సైజ్ సీఐ కల్పన, హాలియా సీఐ జనార్ధన్‌గౌడ్‌లు అన్నారు. సోమవారం డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కల్పిస్తూ హాలియా ప్రధాన వీధుల్లో హాలియా ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మత్తు పదార్థాలైన గంజాయి నుంచి యువకులు మేల్కొని దూరంగా ఉండాలని మన పరిసరాల్లో ఎవరైనా సేవిస్తున్నట్లు మీదృష్టికి వస్తే మాకు సమాచారం అందించాలని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని మెరుగైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా మత్తు పదార్థాలపై అవగాహన కల్పించిన అవశ్యకత ఉందన్నారు. కార్యక్రమంలో హాలియా ఎస్.ఐ. సతీష్‌రెడ్డి, ఎక్సైజ్ ఎస్.ఐ. సంపత్‌బాబు, ఐడీ పార్టీ సిబ్బంది శ్రావణ్, ఎక్సైజ్ సిబ్బంది కిరణ్, వసంత, రహీం, శ్రీనివాస్, సుదాకర్, జాంగీర్, చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# బడుగుల అక్షయ జన్మదిన వేడుకలు

కేతేపల్లి, ఆగస్టు 12, ప్రభాతవార్త:



సోమవారం జరిగిన కేతేపల్లి మాజీ ఎంపిపి బడుగుల శ్రీనివాస్ యాదవ్ పద్మజ రాణిల తనయురాలు బడుగుల అక్షయ జన్మదిన వేడుకల సందర్భంగా కాసర బాధ ఎక్స్ రోడ్‌లో గల అపూర్వ దివ్యాంగుల రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు పండ్లను పంపిణీ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా 21 రూట్లలో బస్సులు నడపండి

...ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు,12ఆగష్టు,ప్రభాతవార్త: మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో బస్టాండ్లు నిర్మించి మౌలిక సదుపాయాలను కల్పించాలని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కోరారు. సోమవారం అన్ని మండలాల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా పబ్లిక్ రవాణా కనెక్టివిటి,ఆర్టీసి బస్టాండ్‌ల నిర్మానం, నవీకరణ,ఆయా రూట్లలో నడపాల్సిన బస్సుల సంఖ్య ఆర్టీసి సంబందిత విషయాలపై ఎమ్మెల్యే సమావేశంలో చర్చించారు. అనంతరం నియోజకవర్గ నాయకులతో కలిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి మునుగోడు నియోజకవర్గానికి కావలసిన ఆర్టీసి బస్టాండ్లు,మౌలిక సదుపాయాలు, వివిద రూట్లలో నడపాల్సిన బస్సులకు సంబందించి వినతిపత్రాన్ని అందజేశారు. ఆయా మండలాల్లో ప్రస్తుతం ఉన్న బస్టాండ్లలో



మౌలిక సౌకర్యాలు,నవీనీకరణ,కొత్త బస్టాండ్‌ల నిర్మాణం, నియోజకవర్గ వ్యాప్తంగా 21 రూట్లలో బస్సు సర్వీస్‌లను పునరుద్దరించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రతిజ్ఞ

చండూరు,12ఆగష్టు,ప్రభాతవార్త:



నల్లగొండ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఆదేశానుసారం పోలీసులు ఎక్సైజ్ పోలీసుల ఆధ్వర్యంలో చండూరు సిఐ ఎ.వెంకటయ్య, ఎస్‌ఐ ఎన్.వెంకన్న ,ఎక్సైజ్ సిఐ ఉరుమ నాయకులు, ఎక్సైజ్ ఎస్‌ఐ స్వాతి ఆధ్వర్యంలో సోమవారం మాదకద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి స్థానిక ఇందిరాగాంధీ చౌరస్తాలో ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం సిఐ వెంకటయ్య మాట్లాడుతూ మాదకద్రవ్యాల దుష్పరినామాలనుండి యువతను ఎలా కాపాడాలో అవగాహన కల్పించారు. గంజాయి వద్దు..ఆరోగ్యం ముద్దు, డ్రగ్స్ పక్కన పెట్టు జీవితాన్ని గాడిలో పెట్టు అనే ప్లకార్డులతో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా ఎస్‌ఐ వెంకన్న వివిద పాఠశాలల ఉపాద్యాయులు,యువతతో,మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రతిజ్ఞ చేయించారు.గంజాయి రహిత సమాజ శ్రేయస్సు కోసం పాటుపడతామంటూ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో డాన్‌బోస్కో కళాశాల ప్రిన్సిపాల్ బాలశౌరి రెడ్డి,వినోద్ కుమార్,గాంధీజీ, సన్‌షైన్ ,గీతా విద్యాలయం, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా యాత్ర

మునుగోడు,12ఆగష్టు,ప్రభాతవార్త: మునుగోడు మండల కేంద్రంలో హర్‌ఘర్ తిరంగా యాత్రలో భాగంగా మండల అధ్యక్షులు పెంబల జానయ్య,మండల కమిటి,యాత్ర ఇన్చార్జ్ ఖమ్మపాటి నరసింహ ఆధ్వర్యంలో జాతీయ జెండాలు చేతబూని వీధివీధిలో స్వతంత్ర అమరవీరులకు జోహార్లు తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం వేణుకుమార్, జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్ గౌడ్,జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్‌లు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శులు మొగుదాల శంభో, అక్కెనపల్లి సతీష్, దళిత మోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య, మండల ఉపాధ్యక్షులు చల్లేటి బ్రహ్మచారి, ఏర్పుల క్రాంతి,జీడిమెట్ల జానీ,దోటి శేఖర్,మండల అధికార ప్రతినిధి మేక



మాధవరెడ్డి,దళిత మోర్చా ప్రధాన కార్యదర్శులు వడ్డేపల్లి శంకర్, పందుల నరేష్ పేరుమళ్ల రాము,విష్ణు,యువమోర్చా ప్రధాన కార్యదర్శి ఒడిగ స్వామి,కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కొండ మల్లేష్,బూత్ అధ్యక్షులు వేముల శ్రీరంగం,మేడి పెద్దలు, పూలె వెంకటేశ్వర్లు, ఈదులకంటి మారయ్య, కల్వకుంట్ల లింగస్వామి, జింకల నాగరాజు, ఈద రాము, తదితరులు పాల్గొన్నారు.

# హర్‌ఘర్ తిరంగాను విజయవంతం చేయాలి

**చింతపల్లి,12ఆగష్టు,ప్రభాతవార్త:** ప్రతి ఇంటిపై జాతీయ జెండా స్వచ్ఛందంగా ఎగురవేయాలని,హర్‌ఘర్ తిరంగాను విజయవంతం చేయాలని బిజెవైఎం ప్రధాన కార్యదర్శి గజ్జ అభినవ్ అన్నారు.చింతపల్లి మండల కేంద్రంలో బిజెవైఎం ఆధ్వర్యంలో సోమవారం హర్‌ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండాలతో బైక్



ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు హాజరై మాట్లాడుతూ భారత దేశంలో నివసించే ప్రతి పౌరుడు జాతీయ భావంతో జీవించాలని, ప్రతి ఒక్కరం ఈ 77వ స్వాతంత్ర్య దినోత్స వాన్ని ఘనంగా జరుపుకోవాలని,ప్రతి ఇంటిపైన జాతీయ ఎగుం వేయాలని సూచించారు.దేశానికి ఆపద వస్తే అందరూ దేశంకోసం ఒక్కతాటిపైకి వచ్చేవిదంగా తయారు కావాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీలకు, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఇంటిపై జాతీయ జెడా ఎగురవేసి దేశభక్తి చాటాలని మోడి పిలుపునిచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు కకుడపు రామకృష్ణ,బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు సముద్రాల నగేష్,ఓబిసి మోర్చా కార్యదర్శి వెన్నం శేఖర్, బిజెపి మండల ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాస్‌యాదవ్, స్థానిక బూత్ అధ్యక్షులు మోర వెంకటరమణ,జక్కుల రమేష్, రాపర్తి సతీష్,ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు మాసాని సైదులు, నాళ్ల శివకుమార్, కుంభం శ్రీనివాస్‌రెడ్డి,పాలకూర రాజు,కడారి కృష్ణ,శివర్ల నగేష్, మొగిలమోని రవి,వనం మధు,గడ్డి మహేందర్, సిద్దు,అజయ్ చారి, చంద్రశేఖర్, అరవింద్,తదితరులు పాల్గొన్నారు.

# ఇంపాక్ట్ సర్టిఫికెట్ అందుకున్న శ్రీనిధి

చండూరు,12ఆగష్టు,ప్రభాతవార్త:




ఇంపాక్ట్ ఫౌండేషన్ ఫౌండర్ గంపా నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో నల్లగొండలో వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతులు నిర్వహించారు.నీలగిరి 171 బ్యాచ్ ఆఫ్‌లైన్ తరగతులు శని ఆదివారాలలో నూనె సుదర్శన్ ఆధ్వర్యంలో నల్లగొండలో జరిగాయి.ఈ కార్యక్రమాన్ని డిఎస్పీ శివరాంరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేయగా,టిజిఆర్‌టిసి ఆర్‌ఎం సరస్వతి ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లను బహుకరించారు. సర్టిఫికెట్ అందుకున్నవారిలో చండూరు గీత విద్యాలయాలనికి చెందిన 9వ తరగతి విద్యార్థిని పోలోజు శ్రీనిధి అత్యంత పిన్నవస్కురాలిగా నిలిచారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ చెన్నయ్యగౌడ్,సరిత,అంజిరెడ్డి,సాయి పాల్గొన్నారు.

## మునుగోడు వార్త

# కార్గో సేవలు ప్రారంభం

చండూరు,12ఆగష్టు,ప్రభాతవార్త:



చండూరు మండలంలో ఉమ్మడి రంగారెడ్డి ,నల్లగొండ జిల్లా టిజిఎస్ ఆర్‌టిసి కార్గో, లాజిస్టిక్ ఎటిఎం సి.రవీందర్ ఆధ్వర్యంలో సోమవారం టిజిఎస్‌ఆర్‌టిస్ సంస్థ నుండి లాజిస్టిక్ కార్గో సేవలను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిజిఎస్‌ఆర్‌టిసి కార్గో సేల్స్ టీమ్ లీడర్ కె.శ్యామ్‌కుమార్, ఎన్.హరిలాల్,సేల్స్ టీం దేవరకొండ డిపో పి.యాదయ్య, ఆపరేషన్ టీం నార్కట్‌పల్లిడిపో ఏజెంట్ బి.శ్రీనివాసులు, ఓంకార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడిగా రావిరాల రాజేంద్రప్రసాద్ నేత నియామకం

చండూరు,12ఆగష్టు,ప్రభాతవార్త:



మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడిగా రావిరాల రాజేంద్రప్రసాద్ నేత నియమితులయ్యారు.ఈ మేరకు సోమవారం తెలంగాణ ప్రదేశ్,కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసి సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి గండూరి నరసింహ, జిల్లా అధ్యక్షులు మేకల సాగర్‌రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఎస్ఐని సన్మానించిన కాంగ్రెస్ శ్రేణులు

చండూరు రూరల్,12ఆగష్టు,ప్రభాతవార్త:



చండూరు మండలం ఎస్‌ఐగా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎన్ వెంకన్నను సోమవారం కాంగ్రెస్ శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల మాజి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నేర్లకంటి జంగయ్య,సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కల్లెట్ల మారయ్య,మాజి ఎంపిటిసి నేర్లకంటి రవికుమార్, పెండెం వెంకటేష్ సాగర్, పగిళ్ల అంజయ్య, అరవింద్,తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**కేతేపల్లి, ఆగస్టు 12, ప్రభాతవార్త:**

సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటి పిలుపుమేరకు ఇప్పటి వరకు సమగ్ర శిక్ష ఉద్యోగులు చనిపోయిన వారికి నివాళులర్పిస్తూ, నల్ల బ్యాడ్జీలతో మధ్యాహ్న భోజన సమయంలో స్థానిక ఎంఆర్సి కార్యాలయం ముందు మరియు కెజిబివి చెరుకుపల్లి పాఠశాల యందు నిరసనను తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యాశాఖ సమగ్ర శిక్షలో పరిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులందరూ ఉద్యోగ, భద్రత లేక, పనిఒత్తిడి తట్టుకోలేక నిత్యావసర ధరలు పెరిగి, చాలీ చాలని వేతనాలతో కుటుంబ పోషణ భారమై ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా అనేకమంది చనిపోవడం జరిగింది. సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే క్రమబద్దీకరించాలి అప్పటిలోగా బేసిక్ పే (మినిమం టైం స్కేల్)లు అమలు చేయాలి. హెల్త్ కార్డ్సు మంజూరు చేయాలి, చనిపోయిన ఉద్యోగులకు రూ. 10లక్షల ఎక్స్‌గ్రేషియో రూపంలో అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వనరుల కార్యాలయ సిబ్బంది పొన్న సైదులు, సిహెచ్ భారవి,



సునీత, సుజాత, పిటిఐ మార్తమ్మలు పాల్గొన్నారు. కెజిబివి సిబ్బంది మంజుల, సబిత, కల్పన, కాలేశ్వరి, ఉమాదేవి, జోశ్విన్, శ్రీలత, సరళ, జానకి, భాగ్యమ్మ, మరియమ్మలు పాల్గొన్నారు.



## మిషన్ పరివర్తన్‌లో భాగంగా మానవహారం

**నకిరేకల్ 12 ప్రభాతవార్త**



నకిరేకల్ పట్టణంలో నల్గొండ జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ సూచనల మేరకు మిషన్ పరివర్తన్‌లో భాగంగా సోమవారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో గంజాయి, మాదక ద్రవ్యాల నిర్మూలనకు కోసం ర్యాలీ, మానవహారం నిర్వహించి మత్తు పదార్థాల వాడకానికి వ్యతిరేకంగా ఎక్సైజ్ సిఐ మల్లయ్య ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో టౌన్ పోలీస్ సిఐ రాజశేఖర్, సిబ్బంది, వివిధ ప్రైవేట్ పాఠశాలల యజమాన్యం, ప్రిన్సిపాళ్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతికి సాంప్రదాయాలకు ప్రతీక తీజ్ పండుగ

**నార్కట్‌పల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త**



తీజ్ లాంటి ఉత్సవాలు సంస్కృతి సంప్రదాయాలకు, పర్యావరణహిత జీవనానికి ప్రతీకలని మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి అన్నారు. సోమవారం ఎంజియు ఎస్సీ ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో బంజారా విద్యార్థులు నిర్వహించుకున్న తీజ్ పండుగ ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేసి మాట్లాడారు. శ్రావణ మాసంలో 9 రోజులు జరుపుకునే ఉత్సవాల్లో యువతులు తమ సాంప్రదాయాక పద్ధతుల్లో కుటుంబాలు, ఆవాసాలు సుభిక్షంగా ఉండాలని ప్రార్థిస్తూ అందులు ప్రతీకగా గోధుమ గడ్డి మొలకలను భావిస్తూ చివరి రోజున ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటారని, విశ్వవిద్యాలయంలో కూడా ఈ సాంప్రదాయాన్ని పాటించడం హర్షణీయమని అన్నారు. భిన్నత్వాలకు ఆలవాలమైన భారత దేశంలో ప్రతి ఒక్కరూ వారి పద్ధతుల్లోసర్వమానవాళి శ్రేయస్సు మరియు పర్యావరణ హిత జీవనానికి సాంప్రదాయకంగా బద్ధులమై ఉన్నామనే ప్రతిన తీజ్ అని కొనియాడారు ఎస్సీ ఎస్టీ సెల్ డైరెక్టర్ మద్దిలేటి. అనంతరం విద్యార్థులు చేసిన సాంప్రదాయ నృత్యాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో డా॥మారం వెంకటరమణారెడ్డి, డా॥రమావత్ మురళి, విద్యార్థులు రవీందర్, సురేష్, శ్రీధర్, అజేష్, శ్రేయ, మేఘమాల, రమాదేవి, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ట్యాంకు పనులకు శంకుస్థాపన

**నకిరేకల్ 12 ప్రభాతవార్త**



నకిరేకల్ పట్టణంలోని కడపర్తి రోడ్డులోని మార్కెట్ యార్డులో అమృత్ పథకంలో నూతనంగా నిర్మిస్తున్న ట్యాంక్ పనులకు ఎమ్మెల్యే వేముల వీరేశం సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమృత్ పథకం నేడు ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. పట్టణ విస్తరణ అవుతున్న తరుణంలో 3 ట్యాంకుల నిర్మాణం కోసం అమృత్ పథకం ద్వారా 25 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆయా వార్డులలో నీటి సమస్య లేకుండా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మెన్ మురారిశెట్టి ఉమారాణి, మున్సిపాలిటీ కమిషనర్ బాలయ్య, 4వ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్, భిక్షంరెడ్డి, గద్దం స్వామి, లింగారెడ్డి, ఘర్షకోటి సైదులు, మాజీ ఎంపిపి శ్రీనివాస్, మురారిశెట్టి కృష్ణమూర్తి, రాచకొండ అనిల్‌కుమార్ గౌడ్, పోతుల రవి, కౌన్సిలర్లు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా ఉండాలి

**నార్కట్‌పల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త**

ప్రతి పౌరుడు బాధ్యతా యుతంగా ఉండి సమాజ శ్రేయస్సుకు తమ వంతు కృషి చేయాలని నార్కట్‌పల్లి ఎస్సై క్రాంతి కుమార్ అన్నారు. పట్టణ కేంద్రానికి చెందిన ఒక ఆటో డ్రైవర్ ఇచ్చిన సమాచారంతో ఒక కుటుంబాన్ని విచ్ఛిన్నం కాకుండా కలపగలిగామని ప్రతి ఒక్కరూ సమాజం పట్ల తమ బాధ్యతలను గుర్తెరిగి ప్రవర్తించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ తగాదాల కారణంగా హైదరాబాదునుండి నార్కట్‌పల్లికి చేరి హైవేపై అర్ధరాత్రి 2 గంటల సమయంలో 3 సంవత్సరాల కూతురుతో ఒంటరిగా గమనించి డయల్ 100 కి కాల్ చేసి సమాచారం అందించారు ఆటో డ్రైవర్ చిలుక విజయ్ కుమార్. దంతో పోలీస్ సిబ్బంది వెంటనే స్పందించి వారు ఇరువురిని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించడమే కాకుండా ఆమె భర్తను పిలిపించి ఇద్దరికి కౌన్సిలింగ్ ఇప్పించి ఇకటిచేశారు. సరైన సమయంలో తగు సమాచారం అందించి వారిని కాపాడినందుకు గాను విజయ్ కుమార్ ను సన్మానించి అభినందించారు. ఎక్కడైనా ఇటువంటి సంఘటనలు కానీ విషయాలను గమనించినట్లయితే తమకు వెంటనే సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో ఏఎస్ఐలు నర్సిరెడ్డి, ఆంజనేయులు, హెడ్ కానిస్టేబుల్ జవహర్, హోంగార్డు శ్రీను తితరులు ఉన్నారు.

## భక్తిశ్రద్దలతో రేణుకా ఎల్లమ్మ కళ్యాణోత్సవం

**నార్కట్‌పల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని నాయి బ్రాహ్మణుల ఆధ్వర్యంలో శ్రావణ మాసం సందర్భంగా శ్రీశ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలను భక్తి శ్రద్దలతో నిర్వహించుకున్నారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు జెరిపోతుల భరత్, పుల్లెంల అచ్చాలు, సట్టు సత్తయ్య, అయితరాజు యాదయ్య, వేముల నర్సింహ్మ, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, విజయసింహా, ప్రజ్ఞాపురం వసంత్, ప్రజ్ఞాపురం పుల్లయ్య, శివ, నాగయ్య, గడ్డం శేఖర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## సిసి రోడ్ల ధ్వంసం చేయకుండా చూడాలి - నేస్తం

**నార్కట్‌పల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త**



వచ్చే వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మెయిన్ రోడ్డు, సిసి రోడ్లపై మండపాలు నిర్వహిస్తూ రోడ్లను ధ్వంసం చేయకుండా చూడాలని, ఈ మేరకు యువతకు అవగాహన కల్పించాలని నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు డా॥టి.జి.లింగంగౌడ్ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డిని కోరారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఆయనను కలిసి వినతి పత్రాన్ని అందించి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయకచవితికి సేకరించే చందాల ద్వారా మద్యం, డిజె ఇతర వాద్యాలకు ఖర్చు పెట్టకుండా నిమజ్జనం రోజు భజన కార్యక్రమాలను నిర్వహించి అందులో పాల్గొనే ప్రయత్నం చేయాలని, మిగిలిన డబ్బులతో పేద విద్యార్థులకు విద్యావసరాలైన పుస్తకాలు, తల్లిదండ్రులు లేని పిల్లలకు స్కూల్ ఫీజు లాంటివి చెల్లించాలని, లేదంటే ఆకలితో అలమటించే నిరుపేదలకు నిత్యావసర సరుకులు, మందులు వంటివి అందించే ఉత్సవ కమిటీలకు కలెక్టర్ మరియు నేస్తం సంస్థ చేతుల మీదుగా ఉత్సవ కమిటీ సేవా పురస్కారం అందజేస్తామని తెలిపారు. నిమజ్జనం ర్యాలీల సమయంలో అంబులెన్సులకు దారి ఇచ్చేలా అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు బొడిగె అంజయ్య, ఆదిలక్ష్మి, రాజశేఖర్, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొని వినతి పత్రాన్ని అందజేశారు.

## నేడు విద్యుత్‌సరఫరాలో అంతరాయం

**కట్టంగూర్, ఆగస్టు 12,ప్రభాతవార్త** మండలంలోని పామన్‌గుండ్ల సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు పామన్‌గుండ్ల సబ్‌స్టేషన్ పరిధిలోగల పామన్‌గుండ్ల, ఇస్మాయిల్‌పల్లి, పిట్టంపల్లి, భాస్కర్లబావి, ఎరసానిగూడెం తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు మండల విద్యుత్ అధికారి(ఎఈ ఆపరేషన్) ఆర్.ఎస్.జె.కుమార్ సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. కావున ఆయా గ్రామాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు సహకరించాల్సిందిగా ఎఈ విజ్ఞప్తి చేశారు.

## యాదవ్ యూత్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేత

**కేతేపల్లి, ఆగస్టు 12, ప్రభాతవార్త:**

కేతేపల్లి మండలం కొప్పోలు గ్రామంలో జటంగి రామచంద్రు తండ్రి లింగయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు. సోమవారము వారి నివాసములో యాదవ యూత్ సభ్యులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వారి కుటుంబానికి రూ. 21వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ్ సభ్యులు పాల్గొన్నారు.



## విడుకాల కాని స్కాలర్షిప్, అంధకారంలో విద్యార్థుల భవిష్యత్తు

### విద్యార్థుల ఫీజు గోడు తీరేది ఎన్నడో

### రాష్ట్రంలో స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి

### కలెక్టరేట్ ముందు విద్యార్థుల ధర్నా వినతిపత్రం సమర్పణ



**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:**
కోటి ఆశలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్య సంక్షోభంలో గత 10 సంవత్సరాలు పరిపాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం పేద విద్యార్థులకు చదువులపై చిన్న చూపుచూపి ఇప్పటివరకు ఫీజు బకాయిలు 8200 కోట్లు పెండింగ్లో ఉండగా నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వెంటనే స్కాలర్షిప్ ఫీజులు విడుదల చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చినప్పటికీ అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు గడుస్తున్నా విడుదల చేయడంలో కాలయాపన చేయపడం తప్ప ఆచరణలో ఎక్కడ చూపలేదు. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయకపోతే రానున్న రోజుల్లో జిల్లాల్లో మంత్రులను, ఎమ్మెల్యేలను తిరగకుండా విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు కుక్కట్ల శివాని, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, కాసుల నరేష్, సహాయ కార్యదర్శి ఈర్ల రాహుల్, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్, ఉదయ్, భవ్య, ఉదయ్, కార్తీక్, నేహాల్, బవాని, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీపై బహిరంగ చర్చకు సిద్ధమా

**-మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సవాల్**

**భువనగిరి ప్రభాతవార్త:**
గోరంత సాయం చేసి కొండంత ప్రచారం చేసుకుంటున్నా కాంగ్రెస్ నేతలు రుణమాఫీపై బహిరంగ చర్చకు సిద్ధంమేనా అని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సవాల్ విసిరారు. భోనగిరిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేసీఆర్, కేటీఆర్ను విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకులకు లేదని ఆమె ధ్వజమెత్తారు. ఆంధ్ర వలస పాలకుల చేతిలో నిలువ దోపిడి గురైన తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చేందుకు ప్రాణాలు లెక్కచేయకుండా తెలంగాణ ఉద్యమ పోరాటాన్ని నిర్వహించిన కేసీఆర్ను విమర్శించే నైతిక హక్కు ఏ ఒక్క కాంగ్రెస్ నాయకునికి లేదని ఆమె హెచ్చరించారు. ఆలేరు ఎమ్మెల్యే తన పదవి స్థాయిని తగ్గించుకొని విమర్శలు చేయడం మానుకోవాలని హితవుపలికారు. రుణమాఫీ పథకాన్ని కుదించడంలో భాగంగానే సవ్యాలక్ష కొరీలు పెడుతూ వ్యవసాయ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. చేతిలో చిల్లి



గవ్వలేక అప్పుల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్న అన్నదాతలకు బాసటగా నిలవాల్సిన ప్రభుత్వం అదును దాటి సీజన్ గడిచిపోతున్న రైతుబంధు నిధులు విడుదల చేయకపోవడం దురదృష్టకరమన్నారు. ఎన్నికలు ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారెంటీ స్కీములను తక్షణమే అమలు చేయాలని, నిరుద్యోగ యువకులకు నిరుద్యోగ భృతి చెల్లించాలని, జాబు క్యాలెండర్ ప్రకటించాలని, మహిళలకు మహాలక్ష్మి పథకాన్ని తక్షణమే అమలు చేయాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ బిక్కు నాయక్, నాయకులు కర్రె వెంకటయ్య, సత్తు తిరుమలేష్, వస్పరి శంకరయ్య, గోపాల్ గౌడ్, బాలమణి, బీరయ్య, పల్ల వెంకటేశం, పత్తి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**మద్దిరాల, జూలై 23 ప్రభాతవార్త:**
సీజనల్ వా ్యధుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ అమీన్సింగ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలోని విద్యార్థులకు డాక్టర్ నగేష్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షకాలం దోమల వలన సీజనల్ వ్యాధులు ఎకు ్కవగా ప్రబలే అవకాశం ఉన్నందున విద్యార్థులు అప్రమత్తంగా ఉండి పరిసరాలను పరిశ్రుభతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్_త్ అసిస్టెంట్ స్పెషల్ ఆఫీసర్ తేజశ్రీ సిబ్బంది, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## చేయి ఎముక విరిగి అవస్థ పడుతున్న విద్యార్థిని పట్టించుకోని ప్రిన్సిపాల్, సిబ్బంది



**రాజాపేట ప్రభాతవార్త:**
రాజాపేట మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి మోటే వినయ్ చేయి ఎముక విరిగగా ప్రిన్సిపాల్ లతోపాటు ఇతరులు కూడా పట్టించుకోలేదని వినయ్ తండ్రి గోవింద్ ఆరోపించారు. మంగళవారం ఆయన విలేకరులకు వివరాలు చెబుతూ గత నెల 29వ తేదీన కిందపడి ఎడమ చేయి ఎముక విరిగిపోగా తరగతి ఉపాధ్యాయుడు, సంబంధిత హెల్త్ ఇన్చార్జి నిర్లక్ష్యం సమాధానంతో మరిసటి రోజు విద్యార్థికి జ్వరం రావడంతో పాటు చేయి ఉబ్బడంతో భయాందోళనకు గురైన బాధిత విద్యార్థి ఇంటర్ విద్యార్థి సహకారంతో తండ్రికి ఫోన్ చేశాడు. ఈ విషయం తెలిసిన తండ్రి గోవిందు హుటాహుటిన రాజాపేట గురుకుల పాఠశాలకు చేరుకుని ప్రిన్సిపాల్ను ప్రశ్నించగా ప్రిన్సిపాల్ నిర్లక్ష్యపు సమాధానం చెప్పాడని గోవిందు అన్నారు. ఇప్పటివరకు తన కొడుకు ఆరోగ్య పరిస్థితిపై పాఠశాల నుండి పరామర్శ రాలేదని గోవిందు అసహనం వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

## కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు మొండి చేయి

**నేరేడుచర్ల జూలై 23 ప్రభాతవార్త**
కేంద్ర ప్రభుత్వం మంగళవారం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు మొండిచేయి చూపారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, తెలంగాణ వ్య.కా.సంఘం సూర్యాపేట జిలా ్ల ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు మంగళవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. కే ంద్ర ప్రభుత ్వం రెండు తెలుగు రాష్ట్రాలకు కేటాయించిన బడ్జెట్ను చూస్తుంటే తెలంగాణ పట్ల పక్షపాత వైఖరి అవలంబించారని అర్థమవుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్లో వెనుకబడ్డ జిల్లాలకు ప్రత్యేక నిధులు కేటాయించి తెలంగాణలో వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక బడె ్జట్ ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్లో జాతీయ ఉపాధి పథకానికి రూ.2 లక్షల 50వేల కోట్లు కేటాయించాల్సి ఉండగా నిధులను పూర్తిగా తగ్గించి వేశారని ఆవేదన వ్యక ్తం చేశారు. బడ్జెట్లో తెలంగాణకు అనా ్యయం జరుగుతుంటే తెలంగాణకు చెందిన కేంద్ర మం త్రులు ఎందుకు మౌనం వహిస్తున్నారని, రైతాంగానికి గిట్టుబాటు ధర లేనంతవరకు, యువతకు ఉద్యోగావకాశాలు కల్పించనంత వరకు ఈ ప్రభుత్వం వల్ల ప్రజలకు ఉపయోగం లేదని, కనీసం ఆర్థిక మంత్రి తెలంగాణ పేరును కూడా ఉచ ్చరించలేదని ఎందుకు తెలంగాణపై బిజెపికి అంత కక్ష అని

### ఉపాధి హామీ పథకానికి నిధుల కోత

### బడ్జెట్ కేటాయింపులో తెలంగాణకు పక్షపాత వైఖరి

### సిపిఐ జిల్లా కమిటి సభ్యుడు ధనుంజయనాయుడు

ప్రశి ్న ంచారు. తెలంగాణలో 8 మంది బిజెపి ఎంపిలు ఉంటే కనీసం 8 రూపాయలు కూడా కేటాయించలేదని, కేంద్ర ప్రభుత్వం నితీష్కుమార్పైన, చంద్రబాబునాయుడుపైన ఆధారపడటం వల్ల ఆ రెండు రాష్ట్రాలకు బడ్జెట్ మొత్తం కేటాయించారని, ఆంధ్రప్రదేశ్కు నిధులిస్తే తమ పార్టీకి ఎలాంటి అభ్యంతరం లేదని కానీ తెలంగాణకు కూడా బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయిస్తే బాగుండేదని అభిప్రాయపడ్డారు.

## కేంద్ర బడ్జెట్లో ఉపాధి హామీ పథకం ఉసేలేదు

**వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని శశిధర్ రెడ్డి**



**వేములపల్లి ప్రభాతవార్త:**
పార్లమెంటులో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వ బడ్జెట్లో తెలంగాణకు మొండిచేయి చూపి గ్రామీణ ప్రాంత ప్రలకు ఉపాధి కల్పించే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ అభివృద్ధి పథకం లేదని ఉసు లేదని వేములపల్లి మాజీ వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని, సీపీఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డిలు వ్యాఖ్యానించారు. మంగళవారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్పై వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తెలుగు రాష్ట్రాలకు కేటాయించిన బడ్జెట్ను చూస్తుంటే తెలంగాణ పట్ల ఆపత వైఖరి అవలంబిస్తుందని అర్థమవుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్కు నిధులిస్తే తమ పార్టీకి ఎలాంటి అభ్యంతరం లేదని, తెలంగాణకు కూడా బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయిస్తే బాగుండేదని వారు అభిప్రాయపడ్డారు.

## ప్రభుత్వ పాఠశాలను ఆకస్మిక తనిఖీ

**ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి గ్రామస్థుల సహకారం ఉండాలి**

**కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**

**నార్కట్పల్లి, జులై 23 ప్రభాతవార్త**
ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దడానికి గ్రామస్థుల సహకారం ఖచ్చితంగా ఉండాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు.మంగళవారం మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు.వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలను నాటి పాఠశాలలో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు.ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా అన్ని సౌకర్యాలు ఉన్నాయని, పాఠశాల బలోపేతానికి గ్రామస్థులు కూడా ముందుకు రావాలని ఆయన కోరారు.విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించామని, ఇక మీదట కట్టెపై కాకుండా వంట కూడా గ్యాస్పై చేయడానికి రెండు స్టౌలు, సిలిండర్లను ఆయన తక్షణమే మంజూరు చేస్తున్నట్లు ఆయన అన్నారు.వంటగదిని మొడరన్ కిచెన్లా తీర్చిదిద్దాలని, ప్లాట్ఫాం, ఇతర సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.ఆరవ తరగతి, పదవ తరగతి గదులలో వెళ్ళి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు.ఎటువంటి సమస్యలనైనా విద్యతో ఎదురించవచ్చని వారికి తెలిపారు.చదువుకునే సమయంలో సమయం వృధా చేయకుండా కష్టపడి చదవాలని బోధించారు.పదోతరగతిలో పదికి పది జిపిఏ సాధించేలా విద్యార్థులు కృషి చేయాలని అన్నారు.అనంతరం గ్రామస్థులతో మాట్లాడుతూ మన ఊరిలోని బడి మనమే సంరక్షించుకోవాలని, ఆగసుట 15 కలా ్ల విద్యార్థులను ప్రైవేటు నుండి ప్రభుత్వ పాఠశాలకు పంపేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.ఆయన కోరి మేరకు గ్రామస్థులు త్వరలో చర్యలు చేపడతామని వారు ఆయనకు తెలిపారు.అనంతరం పక్కనే ఉన్న ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు.గ్రామంలోని బృహత్ పల్లె ప్రకృతి వనం చిట్టడివిలా పెరగడం గమనించి అధికారులను అభినందించారు.మనస్ఫూర్తిగా పని చేస్తే ప్రతి గ్రామం బ్రాహ్మణ వెల్లెంల మాదిరిగా ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు.కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో కూడా పల్లె ప్రకృతి వనాలు, బృహత్ పల్లె ప్రకతి వనాలను బ్రాహ్మణ వెల్లెంల మాదిరిగా ఎత్తుగా పెంచాలని డిఆర్డిఓ నాగిరెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఆయన వెంట మండల ప్రత్యేక అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి, పంచాయితీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భూమన్న, డిప్యూటి ఇంజనీర్ మహేశ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## మల్లన్న స్వామి కళ్యాణంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:**

భువనగిరి పట్టణంలో హిరకర్ శ్రీను ఇంటిబవద్ద సోమవారం స్వామివారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మల్లన్న ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ తంగెళ్లపల్లి రవి కుమార్, బాలరాజు, బాలయ్య, సిద్దులు, హిరకర్ నాగరాజు, సాయి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## షెడ్ల కూల్చివేతతో జీవనోపాధి కోల్పోయిన చిరు వ్యాపారాలు

### ఎమ్మెల్యే కుంభం ఆదుకోవాలి



**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:**

పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద గత కొన్ని సంవత్సరాలుగా చిరు వ్యాపారులు ఏర్పాటు చేసుకున్న షెడ్డులను సోమవారం ఇండస్ట్రియల్ పార్క్ అథారిటీ వారు ముందస్తు సమాచారం లేకుండా కూల్చి వేసినందుకు నిరసనగా జాతీయ రహదారిపై రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా పిసిసి డెలిగేట్ తంగేళ్లపల్లి రవికుమార్ సంఘటన స్థలాన్ని సందర్శించి వారికి సంఘీభావం తెలిపి మాట్లాడుతూ.. షెడ్డులు కూల్చడంతో 100 కుటుంబాలు జీవనోపాధి కోల్పోవడం బాధాకరమని, ఈ విషయంపై స్థానిక ఎమెమ్మెల్యే అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించే విధంగా చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హిరే కార్ శ్రీనివాస్, గట్కురి శ్రీకాంత్, హిరే కార్ చంద్రశేఖర్, మహేష్ జై, రావు నరేష్, నవీన్ చినగారి, లక్ష్మమ్మ, తాడూరి ఎట్టమ్మ, చిన్నగారి నాగమణి, శ్రీను, రవి, జనార్దన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు నివాళులర్పించిన

### మండల కమిటి సభ్యులు

**పెన్‌పహాడ్, 12ఆగష్టు,ప్రభాతవార్త:**



సమగ్ర శిక్ష అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగుల మండల కమిటి ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని సమగ్ర శిక్ష అభియాన్ కార్యాలయంలో విధినిర్వహణలో అమరులైన ఉద్యోగులను స్మరిస్తూ ఎంఆర్‌సి పెన్‌పహాడ్ సమగ్ర శిక్ష ఉద్యోగులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో మౌనం పాటించి వారికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సిసివో ఎస్‌కె సైదులు మాట్లాడుతూ ఎస్ఎస్ఏ ఉద్యోగులందరిని రెగ్యులరైజ్ చేయాలని, అప్పటివరకు తక్షణమే బేసిక్ పే అమలు చేయాలని,ఆరోగ్య బీమా 5లక్షలు,జీవిత బీమా 10 లక్షల సౌకర్యం కల్పించాలని,రిటైర్మెంట్ బెనిఫిట్స్ ,మరణించినవారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించని ఎడల దశలవారిగా నిరసనలు తెలియజేస్తూ సమ్మెకు పిలుపునిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మెసెంజర్ ఆర్.ఉప్పలయ్య,తదిరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు



**తుర్కపల్లి ప్రభాతవార్త:**

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఆర్‌బీఎస్‌కే(రాష్ట్రీయ బాల శ్వస్థ్య కార్యక్రమం)లో భాగంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌బిఎస్‌కే డాక్టర్లు మహాలక్ష్మి మధు విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మంజూష రాణి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టును కాపాడుకుందాం

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

కాళేశ్వరం ప్రాజెక్టును కాపాడుకుందాం అని తుర్కపల్లి మాజీ ఎంపీపీ బబ్బూరి రవీంద్రనాథ్ గౌడ్ అన్నారు. సోమవారం కాళేశ్వరం కమిషన్ ఛైర్మన్ సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పినాకి చంద్రఘోస్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టుపైన ఆధారపడినటువంటి వేలాది మంది రైతుల మనోభావాలను అర్థం చేసుకున్న తర్వాత కాళేశ్వరం కమీషనర్‌కు వినతిపత్రాన్ని సమర్పించినట్లు తెలిపారు. కారణాలు చూపించి ప్రాజెక్టు నిర్లక్ష్యం చేస్తే తెలంగాణ మళ్ళీ తాగు సాగునీటి కష్టాలుతో పాటు రైతులు ఆత్మహత్యలు ఆగవాని తెలంగాణ పుట్టక లక్ష్యం నెరవేరదని తెలిపారు.



## ఘనంగా హర్ ఘర్ తిరంగా యాత్ర




**ఆలేరు ప్రభాతవార్త:**

బీజేపీ యువ మోర్చా ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి, ఉపాధ్యక్షులు కంతుల శంకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సూచన మేరకు ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవని పురస్కరించుకొని చేపట్టిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో విద్యార్థులు, యువకులు స్థానిక బస్టాండ్ ఆవరణ నుండి ర్యాలీ చేపట్టారు. అనంతరం స్థానిక స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని, విద్యార్థులు యువకులు దేశభక్తులుగా మారితేనే దేశం సుసంపన్నంగా ఉంటుందని, ప్రతి ఒక్క భారతీయుడు భారతదేశంపై ప్రేమ పెంచుకునే జాతీయ వాదులుగా మారుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం పట్టణ అధ్యక్షులు భోగ శివ, మండల అధ్యక్షులు మధు, తెగల శంకర్, పర్సి, చందు, జిల్లా ఉపాధ్యక్షులు బడుగు జహంగీర్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కమిటీకారి కృష్ణ, పట్టణ అధ్యక్షులు నంద గంగేష్, ఐలి సందీప్, ప్రధానకార్యదర్శి కళ్లెం రాజు, పూల హనుమంత్, చుక్క రాజు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

**ఆలేరు ప్రభాతవార్త:**

క్రీడలతో మానసిక ఉల్లాసం కలగడంతో పాటు ఒత్తిడిని జయించవచ్చు అని ఫిజికల్ డైరెక్టర్ గడసంతల మధుసూదన్ అన్నారు. ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం వేడుకలు పురస్కరించుకొని సోమవారం ఆలేరు మండల కేంద్రం శారజీపేట గ్రామంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడలను ప్రారంభించి ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరరావు పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు తగ్గిన వరద



**నాగార్జునసాగర్ 12 ప్రభాతవార్త**

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం తగ్గింది. దీంతో అధికారులు ప్రాజెక్టు క్రస్టు గేట్లను మూసేశారు. ఎగువ నుంచి కాస్త వరద తగ్గుముఖంతో గేట్లను మూసివేశారు. నాగార్జునసాగర్ జలాశయానికి ఇన్ ఫ్లో 1,87,683 క్యూసెక్కులు వస్తుండగా అంతే మొత్తంలో ఔట్ ఫ్లో ఉంది. సాగర్ మొత్తం నీటి మట్టం 590 అడుగులు. ప్రస్తుతం 588.8 అడుగులకు చేరుకుంది. మొత్తం నీటి నిల్వ సామర్థ్యం 312.04 టిఎంసిలు కాగా ప్రస్తుతం 308.46 టిఎంసిలుగా ఉంది.

## రాష్ట్ర స్థాయి సీపీజీఈటీ ఫలితాలలో శ్రీ నవభారత్ 2వ ర్యాంకు

**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:**

ఉస్మానియా యూనివర్సిటీ శుక్రవారం ప్రకటించిన సీపీజీఈటీ 2024 ఫలితాలలో భువనగిరి పట్టణంలోని శ్రీ నవభారత్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థులు స్టేట్ రెండవ ర్యాంక్‌తో పాటుగా మరెన్నో ఉత్తమ ర్యాంకులు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్.ప్రభాకర్ గౌడ్ తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాలలో సోమవారం ఏర్పాటు చేసిన అభినందన సభలో ఉత్తమ ర్యాంకులు సాధించిన 18 మంది విద్యార్థులను మెమెంటోలతో అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని కష్టపడి చదివి ఉత్తమ ర్యాంకులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎల్లేష్, లెక్చరర్స్ రమేష్, శ్రీధర్, పద్మ, సంతోష్, భావిక, స్పందన, నవనీత, ధరణి, శ్రీకాంత్, రఫీక్, సునీల్, పోలచంద్ పాల్గొన్నారు.



## మొక్కలు నాటిన గ్రీన్ క్రాస్ సంస్థ

**మోతె,12ఆగష్టు,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కూడలి గ్రామంలో ఐటిసి ఎంఎస్‌కె వారి సహాయంతో సోమవారం గ్రీన్ క్రాస్ సంస్థ బయోడైవర్సిటీలో భాగంగా కామన్ డెవలప్‌మెంట్ కోసం కూడలి గ్రామ పంచాయతీలో 9 రకాల మొక్కలు నాటారు.పల్లె ప్రకృతివనం, వైకుంఠదామం,ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటారు.గ్రామ కార్యదర్శి సతీష్‌రెడ్డి ఇలాంటి అనేక కార్యక్రమాలు గ్రీన్ క్రాస్ వారు కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కోఆర్డినేటర్ తండు నాగరాజు,రాంబాబు, ఆర్గనైజర్ ఉపేందర్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



# రూ.2లక్షలకు పైబడిన రుణ వాయిదాను చెల్లించాలి

## వ్యవసాయ సహాయ సంచాలకులు పోరెడ్డి నాగమణి

*మిర్యాలగూడ, అగస్టు 12 ప్రభాతవార్త*

రైతు రుణమాఫీ 2024 పథకం కింద మూడో విడత మాఫీ చేసే రుణం రూ.2లక్షలకు మించి ఉంటే పైబడిన పైకాన్ని వెంటనే చెల్లించాలని మిర్యాలగూడ వ్యవసాయ సహాయ సంచాలకులు పోరెడ్డి నాగమణి అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించినప్రజావాణి కార్యక్రమంలో రైతు రుణమాఫీకి సంబంధించిన వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ఈనెల 15 వరకుమాఫీ చేసి 2లక్షల రూపాయల రుణమాఫీ పథకంలో అర్హత గల రైతులు వడ్డీతో సహా రెండు లక్షల పైగా ఉన్న రుణాన్ని పరిగణలోకి తీసుకొనిఅదనంగా ఉన్న పైకాన్ని మొదట బ్యాంకుల్లో చెల్లిస్తేనే వారి ఖాతాల్లో 2లక్షల రుణమాఫీ జరుగుతుందన్నారు. అదే విధంగా 2లక్షల రూపాయల కంటేఎక్కువ రుణం



ఉన్న పరిస్థితుల్లో కుటుంబలో రుణం తీసుకున్న మహిళ రుణాన్ని మొదట మాఫీ చేసి, మిగులు మొత్తాన్ని దామాషా పద్దతిలోకుటుంబలోని పురుషుల పేరు మీద తీసుకున్న రుణాలను మాఫీ చేస్తారన్నారు. అమె వెంట మండల వ్యవసాయాధికారిణి గుర్రం సరిత, ఏఈఓ అజ్మీరా సైదులునాయక్‌లున్నారు.

# సేద్యం అడ్డుకుంటున్న కొడుకుపై తహసిల్దార్‌కు తల్లిదండ్రుల ఫిర్యాదు

*నేరేడుచర్ల ఆగష్టు 12 ప్రభాతవార్త*

తన పుట్టింటి ద్వారా సంక్రమించిన భూమిని సేద్యం చేయకుండా తన సొంత కొడుకే అడ్డుకుంటున్నాడని తనకు న్యాయం చేయాలని గరిడేపల్లి మండలం గడ్డిపల్లిగ్రామానికి చెందిన నెమ్మాని భారతమ్మ తన భర్త బ్రహ్మయ్యతో కలిసి సోమవారం నేరేడుచర్ల మండల తహసిల్దార్ సురగి సైదులుకు ఫిర్యాదు చేశారు. భారతమ్మతల్లిదండ్రుల ద్వారా నేరేడుచర్ల మండలం దాసారం గ్రామంలో అర ఎకరం భూమి ఇచ్చారని, అట్టి భూమిలో సేద్యం చేసుకుందామని వెళితే తమ కొడుకు నెమ్మా ని వెంకటేశ్వర్లు తమపై దాడులకు పాల్పడుతున్నాడని ఇదేవిధంగా గరిడేపల్లి మండలం లింగాల శివారులో కూడా తమపేర మరో అర ఎకరం భూమి కూడా ఉంద ని వీటిని పట్టా చేయాలని వేధిస్తున్నాడని తెలిపారు. ఇప్పటికే తన కుమారుడు వెంకటేశ్వర్లుకు 23గుంటల భూమిని పట్టా చేశామని



ఉన్నదంతా ఆయనకే ఇస్తే మేము ఎలా బతకాలని తమకు న్యాయం చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

# మెడికల్ కాలేజీ కోసం భూపరిశీలన చేసిన ప్రభుత్వ విఫ్, జిల్లా కలెక్టర్

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామ రెవెన్యూ పరిధిలో 64వ సర్వే నెంబర్‌లో మెడికల్ కాలేజి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హన్మంత్ జెండగేతో కలిసి భూమిని పరిశీలించారు. మెడికల్ కాలేజీకి అవసరమయ్యే 20 ఎకరాల భూమిని పరిశీలించారు. వీరితోపాటు ఆర్డీవో, ఎమ్మార్వో, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ చదరంగం పోటీలో ద్వితీయ స్దానం దక్కించుకున్న పాల్వంచ విద్యార్దిని

*నేలకొండపల్లి, ఆగష్టు 12 ప్రభాతవార్త*



వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఈ నెల 10,11 తేదీలలో తమిళనాడులోని తిరుచ్చిలో జరిగిన అంతర్జాతీయ చదరంగం పోటీలలో వాసవి క్లబ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా లోని పాల్వంచకు చెందిన నవభారత్ పబ్లిక్ స్కూల్ విద్యార్దిని సంక ప్రదీప్త ఆరాధ్య ద్వితీయ స్దానం సాధించింది. విజేత సంక ప్రదీప్త ఆరాధ్యకు వాసవి క్లబ్ అంతర్జాతీయ అధ్యక్షుడు ఆర్.రవిచంద్రన్, ఎగ్జిక్యూటివ్ వైస్‌ప్రసిడెంట్ ఇరుకుల రామకృష్ణ గోల్డ్‌మెడల్‌తో బహుకరించి సత్కరించారు. విజేత సంక ప్రదీప్త ఆరాధ్యను వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వైస్‌ప్రసిడెంట్స్ కడవెండి శ్రీనివాస్, రేగూరి హనుమంతరావు, జిల్లా గవర్నర్ గుమ్మడవెల్లి శ్రీనివాస్, కొరట్లగూడెం మాజీ ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి ప్రత్యేకగా అభినందించారు. విజేత సంక ప్రదీప్త ఆరాధ్యకు ఈ నెల 25వ తేదీన ఖమ్మం నగరంలో జరిగే వాసవి క్లబ్ జిల్లా క్యాబినెట్ మీటింగ్‌లో సన్మానం చేయనున్నట్లు వారు తెలిపారు.

# మేము ఎకక్కడ కూడా తప్పు చేయలేదు - లీగల్ గానే రిజ్రిసేషన్ చేసుకున్నాం

**-తప్పు అని నిరూపిస్తే ఆభూమి వదిలేయడంతో పాటు రాజకీయ సన్యాసం తీసుకుంటా**

**-మాజీ సర్పంచ్ కర్రే వెంకటయ్య**

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*

ఆదివారం మీడియా సమావేశంలో నలబోలు ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ నలబోలు ధర్మారెడ్డి మాట్లాడిన మాటలపై మల్లాపురం గ్రామ మాజీ సర్పంచ్ కర్రే వెంకటయ్య సోమవారం మీడియా సమావేశంలో సవాళ్లు విసిరారు. మేము ఎక్కడ కూడా తప్పు చేయలేదని లీగల్ గానే రిజిస్ట్రేషన్ చేసుకున్నామన్నారు. తప్పుడు



మార్గంలో రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు నిరూపిస్తే ఆ భూమిని వదిలేయడంతో పాటు జీవితంలో రాజకీయం చేయనని అన్నారు. ధర్మారెడ్డి లేనిపోని ఆరోపణలు చేస్తూ 56 ఎకరాల భూమిని అన్యాయంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు అని ఇచ్చిన స్టేట్మెంట్ తప్పు అన్నారు. అయేషా బేగం అనే రైతు వద్ద 2023లో భూమి కొనుగోలు చేయడం జరిగింది. మాకు భూమి అమ్మినవారికి పాసుబక్కులు రావడం జరిగింది. మేము రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత మా పేర్లపై పాస్ బుక్‌లు రావడం జరిగిందని అన్నారు. కొండల్ రెడ్డి కండిషనల్ అగ్రిమెంట్ చేసుకుని భూమి రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు అని తెలిపారు. కానీ కొండల్ రెడ్డి పేరుపై గాని వారి వారసుల పేర్లపై కానీ 50 సంవత్సరాలుగా ఎందుకు అపాయింట్మెంట్ చేసుకొని పాసు బుక్కులు తీసుకోలేదు అన్నారు. అంతేకాకుండా 2013లో కంపెనీ పేరుమీద రిజిస్ట్రేషన్ అయిన తర్వాత కనీసం కంపెనీ వారు మీద అయినా పాస్ బుక్‌లో ఎందుకు చేయించుకోలేదు ప్రశ్నించారు. వాస్తవానికి కోర్టు, నల్లగొండ రిజిస్టర్, అప్పటి తహసిల్దార్‌లు అశోక్ రెడ్డి, రామకృష్ణలు చింతకుంట్ల కుటుంబీకులు హక్కుదారులు కాదు అని వారి డాక్యుమెంట్లు చెల్లెలు అని నిర్ధారణ చేసి ఆర్డీవోకి లెటర్ ఇవ్వడం జరిగిందన్నారు. మాకు భూమి అమ్మిన వారు కోర్టు నుంచి ఈ భూమికి మేమే వారసులం అని నిర్ధారణ జరిగిన తర్వాతనే మేము భూమి కొనుగోలు చేసాము అప్పటి కలెక్టర్ కూడా ఈ డాక్యుమెంట్లు లీగల్‌గా ఉన్నాయని నిర్ధారణ చేసిన తర్వాతనే మేము భూమి కొనుగోలు చేశాము అన్నారు. సబ్ కలెక్టర్ పేరు మీద ఉన్న 100 ఎకరాల గవర్నమెంట్ భూమిని రెడ్ల పేరుతో రిజిస్ట్రేషన్ చేసుకుంటే సబ్ రిజిస్టర్ ఎట్లా రిజిస్ట్రేషన్ చేశారు అనే విషయంపై పోరాడుతామన్నారు. కంపెనీ పేరుపైన రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రభుత్వ భూమి 100 ఎకరాలను పేద ప్రజలకు పంచాలని జిల్లా కలెక్టర్‌ని, ఆర్డీవోని ఎమ్మార్వోలకు మెమొండమిచ్చి పెద్ద ఎత్తున పోరాడుతామన్నారు. అవసరమైతే రిలే నిరాహార దీక్షకు కూడా దిగుతామన్నారు.





# రేవూరులో ఉత్సాహంగా విద్యార్థుల ఆటల పోటీలు

*మేళ్లచెరువు ఆగష్టు 12 ప్రభాతవార్త*



మండలంలోని రేవూరు ప్రభుత్వ పాఠశాలలో సోమవారం భారత స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థుల ఆటల పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. తొలుత జ్యోతి ప్రజ్వలన కార్య క్రమాన్ని నిర్వహించి ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో గ్రామ పంచాయితీ కార్యదర్శి కాంపాటి వెంకటేశ్వర్లు, ప్రధానోపాద్యాయులు షేక్ ఫాతిమాబేగం, నర్సింహారావు, రంగరాజు, శ్రీనివాసరావు, సబిత, రామలింగేశ్వరరావు, రవి, నాగవాసవి, బహుమతుల దాత కొప్పాకుల పుల్లయ్యతోపాటు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

## సంఘం ప్రతినిధి నిరంజన్

*మిర్యాలగూడ, అగస్టు 12 ప్రభాతవార్త*



సమగ్ర శిక్ష అభయ ఉద్యోగులందరినీ ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలని సంఘం ప్రతినిధి ఎం.నిరంజన్ కోరారు. సోమవారం సమగ్ర శిక్షా మిర్యాలగూడ మండల కమిటి అధ్వర్యంలో మృతి చెందిన ఉద్యోగులకు నివాళులర్పించి మాట్లాడారు. ఎస్ఎస్ఏ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులకు బేసిక్‌పే అమలుచేసి, అరోగ్య జీవిత భీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఉద్యోగ విరమణ చేసిన వారికి రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్ ఇచ్చి మరణించిన వారి కుటుంబంలో ఒకరికిఉద్యోగం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో హారిక, బ్రహ్మచారి, జ్యోతి, నర్సయ్య, గోవర్ధనాచారి, రేణుక, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నెమిల హైస్కూల్‌లో ఆన్లైన్ మోసాల పట్ల అవగాహన

*రాజాపేట ప్రభాతవార్త:*



పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నమిల ఉన్నత పాఠశాలలో సోమవారం రాజాపేట పోలీసులు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. పాఠశాలలో గతంలో శిక్షణ పొంది సైర్ అంబాసిడర్లుగా సర్టిఫికెట్లు పొందిన విద్యార్థులతో వారి అనుభవాలను చెపించారు. ఈ సందర్భంగా ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ మాట్లాడుతూ.. సైబర్ నేరాల పట్ల అవగాహన, వాటి నుండి ఎలా తప్పించుకోవాలి, బాల్య వివాహాల పట్ల, చైన్ స్నాచింగ్, మహిళలపై జరిగే వేధింపులు నిరోధం మొదలైన అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం.శ్రీనివాస్, ఎం.శ్రీనివాస్ రెడ్డి, ఎస్.వీరస్వామి, మహిపాల్ రెడ్డి, పి.సరోజ, రాజాపేట పోలీసులు, ఏఎస్ఐ మైసయ్య, పి.శ్రీనివాస్, బి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువు నింపండి...నారుమళ్లని కాపాడండి..

తిరుమలగిరి,12ఆగష్టు,ప్రభాతవార్త: మండలంలోని అంజనపల్లి శివారులో గల సోమినినేని చెరువును ముదిమాణిక్యం మేజర్ ద్వారా సాగర్ నీళ్లతో నింపి నారుమళ్లను కాపాడాలని మాటూరు తదితర గ్రామాల రైతులు సోమవారం కలెక్టర్ సి.నారాయణరెడ్డికి ప్రజావాణి ద్వారా విన్నవించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు ధనావత్ వెంకట్ రామ్ నాయక్ ఆధ్వర్యంలో మాటూరు, అంజనపల్లి, నీలాయిగూడెం, గుడి తండా వస్త్రాంతండా, పాల్తి తండాలకు చెందిన రైతులు సుమారు 40 ఎకరాల విస్తీర్ణంలో గల అంజనపల్లి శివారులోని సోమినేని చెరువు ద్వారా సుమారు 2వేల ఎకరాలు సాగయ్యే అవకాశం ఉండేది. నీటి పారుదల శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల పరిసర రైతులు చెరువును కొంత ఆక్రమించుకుని ఫీడర్ ఛాల్ పూడ్చివేయడం, నీటినిలువ సామార్థ్యాన్ని తగ్గించారన్నారు. ఇటీవల సాగర్ ఎడమ కాలువకు సాగు నీరు విడుదల చేయడంలో ఫీడర్ చానల్ లేక నేరుగా చెరువులోకి నీరు చేరకపోవడంతో ఆ చెరువు ఆధారంతో సాగు చేస్తున్న రైతులు తమ నారుమళ్లని కాపాడుకునే పరిస్థితి లేకపోయిందన్నారు. సాగు నీరు వదిలి పది రోజులు అయినప్పటికీ చెరువులోకి చుక్క నీరు రాకపోవడంతో రైతులు దిక్కు తోచని పరిస్థితిలో



ఉన్నట్లు వినతి పత్రంలో పేర్కొన్నారు. గత రెండేళ్లుగా నెలకొన్న కరువు పరిస్థితుల దృష్ట్యాభూగర్భ జలాలు పూర్తిగా అడుగంటి బోర్ల నీటి లభ్యత లేక పశువులకు కూడా తాగు నీరు లభించకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు చెరువుని నమ్ముకొని చేస్తున్న సాగుకు దిక్కు తోచని పరిస్థితి ఉందని ,వెంటనే ముది మాణిక్యం మేజర్ ద్వారా సాగునీటితో చెరువును నింపేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఆయన వెంట సుక్యా నాయక్, నెహ్రూ నాయక్, తదితరులు ఉన్నారు.

# సూర్యాపేట వార్త

## దోమల నివారణకు చర్యలు

పెన్‌పహాడ్,12ఆగష్టు,ప్రభాతవార్త:



దోమల నివారణకు చర్యలు చేపట్టినట్లు పంచాయతీ కార్యదర్శి నాగరాజు తెలిపారు. సోమవారం మండల పరిధిలోని పెన్‌పహాడ్ గ్రామంలో పంచాయతీ సిబ్బందిచేత సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దోమల నిలయాలకు కారణమైన పిచ్చిమొక్కలు, గడ్డి మొక్కల నివారణకు గడ్డిమందు పిచికారి చేసినట్లు తెలిపారు. ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వర్షపు నీటిని నిల్వ లేకుండా చూడాలని, నిల్వ ఉండే ప్రాంతాలలో ఉన్న నీటిని తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది ఒగ్గ మట్టయ్య, సిలివేరి సైదులు, ఒగ్గ నరేష్, సత్తమ్మ, రజిత, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మికులకు ఆర్థిక సాయం అందించాలి

### -కలెక్టర్‌కు వినతి

ప్రభాతవార్త, సూర్యాపేట:



గత నవంబర్‌లో జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికల ప్రచారం సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు రెమిడాల రాజు, ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, జిల్లా సీపీఐ కార్యవర్గ సభ్యుడు బూర వెంకటేశ్వర్లు, మీసాల శీను, రడపగ మహేష్, ఎల్ల సైదులు, సత్యవతి, వెంకటమ్మ, ఆర్.సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐఎస్ఎఫ్ అవిర్భావ దినోత్సవ వేడుకలు

పెద్దవూర, ఆగష్టు 12 ప్రభాతవార్త:



పెద్దవూర మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు రమావత్ శోభన్ బాబు సోమవారం జెండా ఆవిష్కరణ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర ఉద్యమంలో భాగంగా మొట్టమొదటి విద్యార్థి సంఘంగా ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో నగరంలోని బెనారస్ విశ్వవిద్యాలయంలో ఆగస్టు 12, 1936లో ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించిందన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల పాలన నుంచి మాతృభూమి విముక్తికై సాగిన వీరోచిత స్వాతంత్ర్య ఉద్యమంలో పోత్తిళ్లలోనే పిడికిళ్లు బిగించి స్వాతంత్ర్యం మా జన్మహక్కు అని, మా అంతం చూసి న స్వాతంత్ర్యోద్యమ పంతం వీడం అంటూ నినదించి భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని, భారతమాతను బానిస సంకెళ్ల నుంచి విముక్తి చేయడానికి ఎందరో విద్యార్థులు విప్లవ కిశోరాలుగా మారి ప్రాణత్యాగం చేసి దేశంలోనే ఘనమైన చరిత్ర కలిగిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని వ్యాఖ్యానించారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ 88 వసంతాలు పూర్తి చేసుకొని 89వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా విద్యార్థినులకు మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు రమావత్ మల్లికార్జున్ నాయక్, పెద్దవూర మండల లెఫ్ట్ ఆర్గనైజేషన్ నిరా ్మణ బాధ్యులు ఎస్.కె.బషీర్, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ రూపావత్ విష్ణునాయక్, ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు సంతోష్, శ్రీరామ్, అఖిల్, సిద్దు, జగన్, చరణ్, గణేష్, మధు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం

నూతనకల్,12ఆగష్టు,ప్రభాతవార్త:



వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపట్ల ప్రజలు విద్యార్థులు జాగ్రత్తలు తీసుకోవాలని సిహెచ్ఓ చరణ్ నాయక్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని మిర్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ప్రాథమిక పాఠశాలలో వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపట్ల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. ఇంటి పరిసర ప్రాంతాలలో నీరు నిల్వ లేకుండా చూడాలని అన్నారు. నిల్వ ఉన్న నీటిలో దోమలు స్థావరం ఏర్పాటు చేసుకుని వాటి సంఖ్య అభివృద్ధి చెందడంతోపాటు అవి కుట్టడంవల్ల మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా లాంటి వ్యాధులు ప్రబలి ఇబ్బందుల బారిన పడతామని తెలిపారు. నీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, కలుషిత ఆహార పదార్థాలు దోమలు, ఈగలు వాలిన పదార్థాలు తినకూడదని, అవితినడం వల్ల టైఫాం ఇడ్, విరోచనాలు, కలరా తదితర రోగాల బారిన పడే అవకాశం ఉందని సూచించారు. ఎప్పటికప్పుడు వేడి ఆహార పదార్థాలను తీసుకోవాలని, నీళ్ల కాచి చల్లార్చి వడబోసి తాగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ లింగారెడ్డి, ప్రధానోపాధ్యాయులు వెంకన్న, ప్రధానోపాధ్యాయురాలు వనిత, హెల్త్ అసిస్టెంట్లు ,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి

### -మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి

ప్రభాతవార్త, సూర్యాపేట:



మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని, వారి ఆశయాలను సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కృషి చేయాలని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్య గావింపబడిన స్థలం శ్రీపెరంబుదూరు నుండి ప్రారంభించబడిన రాజీవ్ జ్యోతి యాత్ర సోమవారం సూర్యాపేట చేరుకున్న సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు రాజీవ్ జ్యోతి యాత్రికులకు దురాజ్ పల్లి వద్ద ఘన స్వాగతం పలికారు. స్థానిక కార్యాలయం వద్ద కల రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులర్పించి రాజీవ్ జ్యోతిని ప్రదర్శిస్తూ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ దేశం కోసం తన జీవితాన్ని పణంగా పెట్టిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, పట్టణ అధ్యక్షుడు అంజద్ అలీ, ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ నాయకులు బైరు శైలేందర్, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వీరన్న నాయక్, కందాళ వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సర్వీస్ పరీక్షలకు దరఖాస్తులు

ప్రభాతవార్త, సూర్యాపేట:

తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే సివిల్ సర్వీసెస్ పరీక్షలు–2024 కొరకు తెలంగాణలోని ఎస్టీ అభ్యర్థులకు హైదరాబాద్, రాజేంద్రనగర్‌లో గల గిరిజన ఐఏఎస్ స్టడీ సర్కిల్స్ ద్వారా రెసిడెన్షియల్ పద్ధతిలో మెయిన్స్ శిక్షణకు సన్నద్ధం అవ్వడానికి మెంటార్ గైడెన్స్‌తో పాటు, ఒక ట్యాబ్, ఉచిత భోజన వసతి కల్పించి ఇచ్చేందుకు అర్హులైన తెలంగాణ రాష్ట్ర ఎస్టీ అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నట్లు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె.శంకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు యుపిఎస్సి–సీఎస్ఈ–ప్రిలిమినరీ పరీక్ష 2024 నందు ఉత్తీర్ణులై మెయిన్స్ పరీక్షలకు అర్హత సాధించి ఉండాలని, మరిన్ని వివరాలకు 7382620487, 7093466985 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## ఉపాధ్యాయులకు సన్మానం

మద్దిరాల, ఆగష్టు 12 ప్రభాతవార్త:




మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి బదిలీ అయిన ఉపాధ్యాయులకు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృత్తివిద్య బదిలీ అనేది సహజమని అన్నారు. ఉపాధ్యాయులు వెంకన్న, మురళి, గోవర్ధన్ రెడ్డి, వెంకటేశ్వర్లులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తండు వెంకటనారాయణగౌడ్, శ్రీనివాస్, రమేష్, ఇందిరా, శోభరాణి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నవాబుపేట రిజర్వాయర్ నింపేందుకు పాలకులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి

## రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్

గుండాల ప్రభాతవార్త:

దేవాదుల ఎత్తిపోతల పనులను వెంటనే ప్రారంభించి గోదావరి నదీజలాలతో నవాబుపేట రిజర్వాయర్ నింపి గుండాల మండలానికి సాగునీరు అందించాలని మాజీ జెడ్పిటీసీ గడ్డమీద పందరి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం గుండాల రైతు వేదిక హాలులో ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశం మెద్దపురం రాజు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటీసీ మందడి రామకృష్ణారెడ్డి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరు బాలరాజు, చేనేత సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకట నర్సు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు




కుసుమాని హరిశ్ చంద్ర, సీపీఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక చేయూత

వలిగొండ ప్రభాతవార్త:



మండలంలోని నాగారం గ్రామానికి చెందిన మంగ వినయ్ అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో రూ.12,500, జ్ఞానేశ్వర్ యూత్ ఆధ్వర్యంలో రూ.10,500 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదేవిధంగా మండలంలోని వేముల కొండ గ్రామానికి చెందిన దాసరి యాదగిరి మృతి చెందగా అదే గ్రామానికి చెందిన జిట్టబోయిన మల్లేశం, అవోక్‌లు తన తండ్రి జ్ఞాపకార్థం రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో రాచకొండ నాగరాజు, ఎర్ర వినయ్, పొలు గిరి, ఆలకుంట్ల మధు, కట్ట నవీన్, విక్రమ్, మహేష్, సంపత్, మైసొళ్ల మహేష్, బుంగ ప్రవీణ్, బొడిగె చందు, బర్ల శ్రీశైలం, పాలెర్ల మహేష్, ఎండీ.సలీం, విక్రమం, వేణు, అభినావ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసిన రాక్స్ యూత్

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రంలోని నెహ్రూ నగర్‌లో చెలిమిడి వెంకటేష్ అనే వ్యక్తి రోడ్డుకు ఉన్న 80 గజాల గ్రామపంచాయతీ స్థలంలో అక్రమ నిర్మాణం కట్టడంపై పూర్తి విచారణ జరపాలని గ్రామంలో ఉన్న రాక్స్ యూత్ సభ్యులు సోమవారం గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కి ఫిర్యాదు చేశారు.

## మరణించిన కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన మాజీ ఎంపీటీసీ

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో శ్రీను అనారోగ్యంతో మరణించిన కుటుంబానికి రఘునాథపురం మాజీ ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్ రూ.5వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో డొంకేన బస్కర్, కలకుంట్ల సంపత్, కటకం గణేష్, బత్తెం అశోక్, బత్తెం సాయి, బత్తెం నరసింహ పాల్గొన్నారు. మాజీ ఎంపీటీసీ బుడిగె రేణుక పెంటయ్య గౌడ్‌ను పలువురు అభినందించి కృతజ్ఞతలు చెప్పారు.

## మర్కూక్ ఆశ్రమం ఆధ్వర్యంలో రాజాపేటలో భజన

### -ప్రసాద దాతలు గుర్రం నరసింహులు, సోమసాని రాజమల్లయ్య కుటుంబ సభ్యులు

రాజాపేట ప్రభాతవార్త:



మర్కూకు శ్రీ భావానంద స్వామివారి ఆశ్రమం ఆధ్వర్యంలో శ్రావణమాసం సోమవారం రాజాపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ప్రత్యేక పూజలు జరిగాయి. గీతా జయంతి ఉత్సవాలు జరిపిన ఏకైక మందిరం, కోరిన కోర్కెలు తీర్చే అతి పురాతన మహిమాన్విత శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శివరామకృష్ణ భజన మండలి వారిచే సోమవారం రాత్రి భజన శతకోటి హరే రామ నామ జప యజ్ఞం కార్యక్రమంలో భాగంగా సామూహిక నామస్మరణ ఉత్సాహంగా సాగింది. సామూహికంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో భజన జరిగింది. గంటసేపు జరుగగా ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఆశీర్వచనం చేశారు. ప్రసాద దాతలు గుర్రం నర్సింలు శిరీష, సోమసాని రాజమల్లయ్య హంస దంపతులు కుటుంబ సభ్యులు అందజేశారు. వారికి ఆలయ పక్షాన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. మొదటగా వారి గోత్రనామాలతో పూజలు చేశారు. అంతకుముందు ఆలయ అర్చకస్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శరమ ఆధ్వర్యంలో ప్రతిష్ఠ మూర్తులకు మంగళహారతి సమర్పించారు. భకక్తులకు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## బాధిత మైనారిటీ కుటుంబానికి నక్కిర్త కనకరాజు సాయం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం దూది వెంకటాపురం గ్రామానికి చెందిన ఎండి.ఫాతిమా మృతి చెందగా సోమవారం ఆ కుటుంబాన్ని దాత నక్కిర్త కనకరాజు రూ.5వేల ఆర్థిక సాయం అందించి పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు. ఆయన వెంట మిత్రులు, గ్రామస్తులు, పెద్దలు, దూది వెంకటపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వగల బిక్షపతి, ఎండి బాబు ఇస్మాయిల్, సలీం, అబ్బాస్, ఎల్లయ్య, ఆగయ్య, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నక్కిర్త కనకరాజును పలువురు అభినందించారు.






## స్వాతంత్ర సమర యోధురాలు లక్ష్మి నేటి తరానికి ఆదర్శనీయం

ఆలేరు ప్రభాతవార్త:



దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమర యోధురాలు లక్ష్మి త్యాగం నేటి తరానికి ఆదర్శనీయమని ఆలేరు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ చంద్రశేఖర్ అన్నారు. సోమవారం మండలంలోని శారాజీపేట గ్రామానికి చెందిన మంత్రి లక్ష్మి కిష్టయ్యను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక ఎస్‌బీహెచ్‌లో ఘనంగా సాన్మనించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆమెను స్ఫూర్తిగా తీసుకుని, నేటి యువత దేశభక్తిని అలవర్చుకొని, గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఆమె తమ బ్యాంక్ కస్టమర్ రాకవడం తమ అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో క్యాషియర్ యాకుబ్, మంత్రి దేవేందర్, సన్నీ, బ్యాంక్ సిబ్బంది తదితరులు ఉన్నారు

## అక్రమంగా నిల్వ ఉంచిన పీడీఎస్ బియ్యం పట్టివేత

వలిగొండ ప్రభాతవార్త:



మండలంలోని చిత్తాపురం గ్రామంలోని నోముల మచ్చగిరి వ్యవసాయ క్షేత్రంలోని శేడ్‌లో భువనగిరి మండలం పచ్చర్లబోడ్ తండాకు చెందిన ధారావత్ మహేందర్ అక్రమంగా 52 క్వింటాల్ల బియ్యం నిల్వ ఉన్న సమాచారం మేరకు సివిల్ సప్లయ్, విజిలెన్స్ అధికారులు మూకుమ్మడిగా దాడులు నిర్వహించి పట్టుకొని రామన్నపేట సివిల్ సప్లయ్ అధికారులకు అప్పగించి ధారావత్ మహేందర్‌పై కేసు నమోదు చేయడం జరిగిందని విజిలెన్స్ సీఐ ఎస్‌కే.గౌస్, సివిల్ సప్లయ్ నయాబ్, తహసిల్దార్ బాలమణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తుర్కపల్లి ఎల్రక్టిసిటీ సబ్ స్టేషన్ సెక్షన్ లీడర్‌గా నరేష్ గౌడ్ ఎన్నిక

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం ఎలక్ట్రిసిటీ సబ్ స్టేషన్ లీడర్‌గా యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన ఆరే నరేష్ గౌడ్ ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా తుర్కపల్లి మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎలక్ట్రిసిటీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఉద్యోగులందరికీ పేరుపేరునా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిసిటీ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 17 నుండి 19 వరకు అయ్యప్పస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు

**నేరేడుచర్ల ఆగష్టు 12 ప్రభాతవార్త**

నేరేడుచర్లలో నూతనంగా నిర్మించిన శ్రీఅయ్యప ్పస్వామి ఆలయంలో ఈనెల 17 నుండి 19 వరకు విగ్రహ ప్రతిష్ట మహోత్స వాలను అత్యంత వైభవంగా సాంప్రదాయసిద్దంగా ఘనంగా భక్తి శ్రద్దలతో నిర్వహించడానికి ఆలయ కమిటి అన్ని ఏర్పాట్లను వేగవంతంగా చేస్తున్నారు. స్థానిక ప్రముఖ వ్యాపారవేత్త కొణతం కృష్ణారెడ్డిసంధ్య దంపతులు ఆలయ నిర్మాణానికి స్థలాన్ని విరాళంగా ఇవ్వగా దాతల సహకారంతో సుమారు రూ. 1.50 లక్షలతో ఆలయాన్ని నిర్మించారు. విగ్రహ ప్రతిష్టసందర్భంగా ఆలయ ఆవరణలో యాగశాల నిరా ్మణం, భక్తులు దర్శించుకోవడానికి క్యూలైన్ల నిర్మాణం, అన్నదాన కార్యక్రమానికి వచ్చే భక్తులకు కావలసిన ఏర్పాట్లను చేయడంలో ఆలయ కమిటి నిమగ్నమయా ్యరు. ఆలయంలో శ్రీగణపతి, శ్రీసుబ్రహ్మణ్యేశ్వర, నవగ్రహ, శ్రీమాలికాపూర్వతమ సమేత శ్రీఅయ్యప్పస్వామి విగ్రహాలు ధ్వజ స్థంభాలను ప్రతిష్టించనున్నారు. లింగాల గ్రామానికి చెందిన ఇరువంటి వెంకటరమణశర్మ, సత్యనారాయణశర్మ, జొన్నాభట్ల కిషోర్‌శర్మల ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలను నిర్వహించనున్నారు. 17న ఉదయం 9.30కి గణపతిపూజ, పంచగవ్యప్రాసన, గోపూజ, రక్షాబంధన, దీక్షాధారణ, యాగశాల ప్రవేశం,శోడష స్థంభ పూజలు, సర ్వతోభద్ర మండప, నవగ్రహ, చతుషష్టియోగిని, వాస్తు, క్షేత్రపాలకుల ఆవాహనలు, మూలమంత్ర అనుష్టానములు, అగ్నిమధన, సాయ ంత్రం 4గం.లకు మత్యంగ్రహణ, అంకురారోపణ, మూలమ ంత్ర హోమాలు, మండప హోమాలు,



రుద్రహవనం, 18న పుణ్యాహవచనం, గోపూజ, పంచగవ్యాది,అభిషేకాలు, జలాభిషేకం, ప్రతి ఒక్కరు పాలు, నీళ్లతో స్వహస్తాలతో విగ్రహాలకు అభిషేకం), 5 గం.లకు మూలమంత్ర సమేత అరుణహోమం, నీరాజన మంత్రపుష్పములు, తీర్ధప్రసాద వినియోగం, 19న ఉదయం 7.35గం.లకు గణపతిపూజ, 8.51 యంత్రస్థాపన, బింబాస్తాపన, కళాన్యాసం, కళాహోమం, కుంభదేనుదర్శనం, నేత్రోన్యాసం, ప్రదమపూజ, మహాపూర్ణాహుతి, మహదాశీర్వచనం , 12.30కి అన్నప్రసాద వితరణ కావున భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విగ్రహ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమాలను విజయవంతం చేసి అయ్యప్పస్వామి కృపను పొందాలని ఆలయ కమిటి కోరారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్య క్రమానికి నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత ్తమ్‌కుమార్‌రెడ్డి, నల్లగొండ ఎంపి రఘువీర్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిలు ముఖ్య అతిధులుగా హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

## అల్లం ప్రభాకర్‌రెడ్డి సతీమణి ఉమారాణికి నివాళులర్పించిన నాయకులు

**హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 12 ప్రభాతవార్త**

గుండెపోటుతో మరణించిన మాజీ గ్రంధాలయ సంస్థ జిల్లా చైర్మన్ అల్లం ప్రభాకర్‌రెడ్డి సతీమణి ఉమారాణి పార్దీవ దేహానికి కాంగ్రెస్, సిపిఐ పార్టీల నాయకులు పూలమాలలువేసి నివాళులరి ్పంచారు. ఆమె మరణానికి చింతిస్తూ భార్యను కోల్పోయిన అల్లం ప్రభాకర్‌రెడ్డి ఓదార్చి తమ సంతాపం తెలిపారు. ఉమారాణి కిడీ ్న సంబంధిత వ్యాధితో చికిత్స పొందుతూ గుండెపోటుతో సోమవారం మరణించగా ఆమె పార్ధ్ ివ దేహాన్ని పట్టణంలోని శ్రీనగర్ కాలనీకి తెచ్చారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు ఆమె మృతిపట్ల సంతాపం తెలిపి నివాళులు అర్పించారు. నివాళులర్పించిన నాయకులలో ఐఎన్‌టియుసి రాష్ట్ర కార ్యదర్శి ఎరగాని నాగన్నగౌడ్, పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జు ్న్, మాజీ జడ్పీటిసి గల్లా వెంకటేశ్వర్లు, మాజీ డిసిసి ఉపాధ్యక్షులు మనూ ్సర్ అలీ, గౌడ సొసైటి అధ్యక్షులు వల్లపుదా సు



కృష్ణగౌడ్, అయిల వెంకన్నగౌడ్, ముశం సత్యనారాయణ, జకు ్కల వీరయ్య, ముస్తఫా, ఎండి.రజాక్ బాబా, తేజావత్ రవినాయక్, కారింగుల విజయ,వెంకన్న, సిపిఐ నాయకులు గుండు వెంకటేశ్వర్లు, ఎల్లావుల రాములు, కంబాల శ్రీనివాస్, దేవరం మల్లీశ ్వరి తదితర నాయకులు ఉన్నారు.

## హుజూర్ నగర్ వార్త

## పిఆర్‌టియు కార్యవర్గం ఎంపిక

**గరిడేపల్లి, ఆగష్టు 12 ప్రభాతవార్త**



మండల పిఆర్‌టియు టిఎస్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. 2024 - 2027 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని జిల్లా శాఖ అధ్యక్షులు జ్యోతుల చంద్రశేఖర్ , ప్రధాన కార్యదర్శి చింతరెడ్డి రామలింగారెడ్డి ఆధ్వర్యంలో మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గరిడేపల్లి మండల పిఆర్‌టియు సంఘం నూతన అధ్యక్షులుగా ఎర్ర కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బొంత సైదిరెడ్డి, అసోసియేట్ అధ్యక్షులుగా మేకల సందీప్, మహిళా ఉపాధ్యక్షులుగా సువర్ణ, కార్యదర్శిగా శంకర్‌రావు, శిరీష ఎంపికయినట్లు ఎన్నికల నిర్వహాకులు తెలిపారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర, జిల్లా, మండల నాయకులతో పాటు క్రియాశీలక, ప్రాధమిక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీస్వయంభు శివలింగమునకు వైభవంగా రుద్రాభిషేకములు

**మేళ్లచెరువు ఆగష్టు 12 ప్రభాతవార్త**



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభు లింగేశ్వ ర స్వామివారి ఆలయంలో శ్రావణ సోమవారం సందర్భంగా ఏకాదశ మహన్యాసపూర్వక రుద్రా భిషేకము కములు, బిళ ్వ అర్చనలు, సహ్ర స నామ అర్చనలు, పారా యణవ ులు, పంచామృత అభిషే కములు, హోం తులు, అన్న ప్రసాద వితరణ, గుడిసేవలు, దైవనామ స్మరణ భజనలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, ఓరుగంటి నర్సి ంహారావు, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సి ంహారెడ్డి భారీ సంఖ్యలో భక్తులు పాల్గొ న్నారు.

## రామాపురంలో ఉత్సాహభరితంగా ఆటల పోటీలు

**మేళ్లచెరువు ఆగష్టు 12 ప్రభాతవార్త**

మండలంలోని రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం భారత స్వాతంత్ర్య దినోత్స వ కార్యక్రమాలలో భాగంగా ఆటల పోటీలు ఉత్సా హభరితంగా సాగుతున్నాయి. తొలుత జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాలను నిర్వహించారు. తదుపరి కబడ్డీ, వాలీబాల్, రింగ్‌బాల్, క్రికెట్ ఇంకా వివిధ రకాల ఆటల పోటీల కార ్యక్రమాలు ఉత్సా హభరితంగా సాగుతున్నాయి. ఈ కార ్యక్రమాలలో గ్రామ పంచాయితీ కార్యదర్శి మూనావత్ శ్రీనివాసరావు, ప్రధానోపాద్యాయులు బాణోతు రామునాయక్, ఉపాధ్యాయులు గంధం రంగారావు, రవీందర్, పెన్నా మధు, రహీనా, హనుమంతరావు, బాలాజీ, మదన్ మోహన్‌గుప్త, అరుణ, బాస్కర్, నాగేశ్వరరావు, చంద్రశేఖర్‌తోపాటు పెద్ద సంఖ్యలో విద్యార్ధులు పాల్గొన్నారు.



## క్రీడలు దేహధారుడ్యాన్ని పెంచుతాయి

**హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 12 ప్రభాతవార్త**



క్రీడలు దేహదారుడ్యాన్ని పెంచుతాయని హుజూర్‌నగర్ సివిల్ కోర్టు సీనియర్ జడ్జి జిట్టా శ్యాంకుమార్ అన్నారు. మంగళవారం న్యాయవాదులకు ఇండిపెండెన్స్ డే స ందర్భంగా నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం కోర్టు కేసుల ఒత్తిడిలో ఉండే న్యాయవాదులకు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, సంతోషాన్ని అందిస్తాయని అన్నారు. క్రీడలలో పోటీలను స్నేహపూర్వకంగా తీసుకోవాలని, ఓడినా, గెలిచినా క్రీడాస్ఫూర్తిని పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి జక్కుల వీరయ ్య, న్యాయవాదులు అంబటి శ్రీనివాసరెడ్డి, చెనగాని యాదగిరి, సురేష్‌నాయక్, గొల్లగోపు నవీన్, నగేష్ రాథోడ్, వెంకటేష్ నాయక్, అంజయ ్య, మామిడి వెంకయ ్య, నారపురాజు సుందర్‌రావు, ధూళిపాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తలింగాల కోట మైసమ్మ ఆలయం హుండీల లెక్కింపు

**కామేపల్లి, ఆగష్టు 12 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం కొత్తలింగాల కోట మైసమ్మ దేవాలయం హుండీలను ఖమ్మం దేవాదాయ శాఖ పరిశీలకులు అనిల్‌కుమార్ పర్యవేక్షణలో నిర్వహణాధికారి నల్లమోతు శేషయ్య సమక్షంలో సోమవారం లెక్కించారు.రూ.30,843లు ఆదాయం భక్తుల ద్వారా రావడం జరిగింది.

## అల్లం ప్రభాకర్‌రెడ్డిని పరామర్శించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 12 ప్రభాతవార్త**



ఉమ్మడి నల్లగొండ జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ అల్లం ప్రభాకర్‌రెడ్డి సతీమణి ఉమారాణి మృతిపట్ల నీట ిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కు మార్‌రెడ్డి తీవ్ర సంతాపం ప్రకటించారు. పై ్దరాబాద్‌లోని అల్ల ం ప్రభాకర్‌రెడ్డి నివాస గృహానికి మంగళవారం వెళ్లి ఉమారాణి పార్థీవదేహంపై పూలమాలలు వేసి నివాళ ులర్పి ంచారు. అలాగే భార్య వియో గంతో బాధపడుతున్న ప్రభాక ర్‌రెడ్డిని ఓదార్చి ధైర ్యంగా ఉం డాలని చెపుతూ తమ సంతాపం తెలిపారు.

## సేవా వైభవ రత్న అవార్డు

**ప్రభాతవార్త, సూర్యాపేట:**



సూర్యాపేటకు చెందిన ఆధ్యాత్మిక సామాజిక సేవకులు ఈగ దయాకర్ గుప్తాకు సేవ వైభవరత్న అవార్డు వరించింది. ఆదివారం హరిహర కళ భవన్, సికింద్రాబాద్‌లో సూర్యాపేటకు చెందిన ఈగా దయాకర్ గుప్త అవార్డును అందదుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నా సామాజిక సేవను గుర్తించి సేవా వైభవ రత్న అవార్డు ప్రధానం చేసినందుకు శ్రీ లలితా కళా సమాఖ్య వారికి ధన్యవాదములు తెలిపారు.

# విధుల్లో చేరిన ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్

తిరుమలగిరి ప్రభాతవార్త:

తిరుమలగిరిలో నూతనంగా ఏర్పాటు చేయనున్న ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా ఎం.రామ్మోహన్ రావు సోమవారం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని, త్వరలోనే అడ్మిషన్లు ప్రారంభించి విద్యార్థులను కళాశాలలో చేర్చుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ లెక్చరర్లు జె.దయాకర్, పి.నాగేశ్వరరావు, కె.బిక్షం, జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామెర శ్రీనివాస్, రిటైర్డ్ లెక్చరర్ల సంఘం నాయకులు బాబురావు, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు వై.నరేష్, మూల అశోక్ రెడ్డి పాల్గొన్నారు.



## తుంగతుర్తి




తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

## పోచం సోమయ్యకు సన్మానం

మోత్కూర్ ప్రభాతవార్త:




తెలంగాణ వినియోగదారుల సంఘాలను బలోపేతం చేయడానికి కృషి చేసిన తెలంగాణ వినియోగదారుల సమాఖ్య రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పోచం సోమయ్యను నాగార్జునసాగర్‌లో శని, ఆదివారాలలో జరిగిన వినియోగదారుల సంఘాల సమాఖ్య(క్యాట్కో) దశాబ్ది ఉత్సవాల చైతన్య సదస్సులో క్యాట్కో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వేముల గౌరీ శంకర్, నల్లగొండ జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ స్వాతి ఘనంగా మెమెంటో, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్యాట్కో రాష్ట్ర అధ్యక్షులు శంకర్‌లాల్, చౌరాస్య రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మామిడి భీమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆరవ రోజుకు చేరిన దివ్యాంగుల నిరసన దీక్షలు

నేలకొండపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త



దివ్యాంగుల ఆత్మ గౌరవాను కించపర్చే విధంగా అనుచిత వ్యాఖ్యానాలు చేసిన ఐఏఎస్ అధికారిణి స్మితసబర్వాల్ వెంటనే దివ్యాంగులకు క్షమాపణలు చెప్పాలని తెలంగాణ దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటి (టిడిజేఏసి) ఆధ్వర్యంలో దివ్యాంగులు నేలకొండపల్లి లోని పిఎస్ఆర్ సెంటర్ నందు చేపట్టిన నిరసన దీక్షలు సోమవారం నాటికి ఆరవ రోజుకు చేరాయి. దివ్యాంగుల రిజర్వేషన్ల పై అనుచిత వ్యాఖ్యానాలు చేసిన స్మితసబర్వాల్ పై కఠిన చర్యలు చేపట్టాలని, దివ్యాంగుల హక్కుల చట్టంను అన్ని పోలీసు స్టేషన్‌లలో అమలు చేసే విధంగా జిల్లా పోలీసు ఉన్నతాధికారులు తగిన చర్యలు చేపట్టాలని దివ్యాంగులు నినాధాలు చేస్తూ డిమాండ్ చేసారు. ఈ నిరసనదీక్షా శిబిరంను నేలకొండపల్లి మండల టిడిపి ఉపాధ్యక్షుడు గోగినేని వెంకట సీతారామారావు, సిఐటియు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు సందర్శించి తమ మద్దతును, సంఘీభావం తెలిపారు. ఈ నిరసన దీక్షా శిబిరంలో దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటి గౌరవాధ్యక్షుడు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, అధ్యక్షుడు పివి చలమయ్య, ఉపాధ్యక్షుడు బాకీ రామకృష్ణ, కార్యదర్శి చిర్రా బిక్షం, సంఘం నాయకులు ఎర్రం రామారావు, గడిపూడి భాస్కరరావు, డేగల వేణు, మల్లెల రమాదేవి, ఎస్‌కే.వహీద్, నాగయ్య, నాగేశ్వరరావు, శీలం గోపి, ప్లాపింజర కోటేశ్వరరావు, ఏసు, ప్రసన్నకుమార్, కుమ్మరి లక్ష్మయ్య, పుల్లయ్య

## అంతర్జాతీయ కరాటే పోటీల్లో రాపాక విద్యార్థుల ప్రతిభ

అడ్డగూడూరు ప్రభాతవార్త:




హైదరాబాద్ ఇండోర్ స్టేడియంలో ఈనెల 9,10,11 తేదీల్లో జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో మండల పరిధిలోని డి.రేపాక 8 మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని కోచ్ మాస్టర్ వేముల సైదులు సోమవారం తెలిపారు. వీరిలో నలుగురు విద్యార్థులు గోల్డ్ మెడల్ పథకాలు, మరో ముగ్గురు సిల్వర్ పథకాలను సాధించారు. ఒక్కరు రంజితం మెడల్ అందుకున్నట్లు కోచ్ తెలిపారు.

## చేనేత సంక్షేమ పథకాలు యధావిధిగా కొనసాగించాలి

-చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు

మోత్కూర్ ప్రభాతవార్త:



చేనేత బీమాతో పాటు, నూలుపై సబ్సిడీ, త్రిఫ్ట్ పథకాన్ని కూడా యధావిధిగా కొనసాగించాలని చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ కార్యనిర్వహణాధికారి జగన్ మోహన్ ప్రసాద్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు పాల్గొని మాట్లాడుతూ.. చేనేత సంక్షేమ పథకాలను పునర్ ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు గుండు అరుణ్, కూరపాటి బిక్షం, గుండు ఆనంద్, ఎలగందుల అంబాదాస్, గుండు సతీష్, కూరపాటి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ అధికారులు పొలం బాట

కామేపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త :

విద్యుత్ శాఖాధికారులు కామేపల్లి మండలం కొత్తలింగాల సెక్షన్‌లోని బర్లగూడెం గ్రామంలో సోమవారం పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు.అందులో భాగంగా వ్యవసాయ మోటార్‌లకు కెపాసిటర్లు బిగించడం వలన కలిగే లాభాలు, మోటార్లపై పడే ఓల్టేజీ, హెచ్చుతగ్గులు, ట్రాన్స్ ఫార్మర్లపై పడే ఓవర్ లోడ్ ,విద్యుత్ భద్రత సూచనలపై రైతులకు సోమవారం అవగాహన కల్పించారు.పాల్గొన్నారు.

## ఖాళీ బిందెలతో మహిళల నిరసన

స్థానిక తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత

తుంగతుర్తి, ఆగస్టు 12 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని 4వ వార్డులో గత కొన్ని రోజులుగా తాగునీరు రావడం లేదని సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి తహసీల్దార్ చాంబర్‌లో ఖాళీ బిందెలతో నిరసన వ్యక్త ం చేశారు. త్రాగునీరు పైపులైన్లను మరమ్మతులు చేయాలని పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ కాటమయ్యకు సమస్యను వివరించి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కోట రామస్వామి, మహిళలు త్రివేణి, నాగమ్మ, సోమలక్ష్మి, నాగమ్మ, వెంకన్న, రామగిరి వెంకన్న, రజిత తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ టెన్త్, ఇంటర్‌కు దరఖాస్తు ఆహ్వానం

తిరుమలగిరి ప్రభాతవార్త:

తిరుమలగిరి మండలం వెలిశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎపెన్ టెన్త్, ఇంటర్ పరీక్ష రాయడానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని కోఆర్డినేటర్ కె.అశోక్ రెడ్డి సోమవారం ప్రకటనలు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారు 14 సంవత్సరాలు నిండిన వారు ఓపెన్ 10వ తరగతికి అర్హులని, పదవ తరగతి పాస్ అయిన వారు ఓపెన్ ఇంటర్‌కు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. సెప్టెంబర్ 10వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాల కోసం అసిస్టెంట్ కోఆర్డినేటర్ చిల్లంశెట్టి రవీందర్ 97052 33525 ఫోన్ నెంబర్‌కు సంప్రదించగలరు.

## మున్సిపాలిటీలో స్టేట్ బ్యాంక్ ఐ నిర్మాణం చేసుకోవాలని కలెక్టర్‌కు వినతి

తిరుమలగిరి ప్రభాతవార్త:

తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని ఇండ్లు నిర్మించుకున్న వారు స్టేట్ బ్యాంక్ ఐ ఇండ్లు నిర్మాణం చేసుకోవాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పై దీన్ దయాల్ సోమవారం గ్రీవెన్స్ డేలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. తిరుమలగిరి మున్సిపాలిటీలో ఇల్లు నిర్మాణం చేసుకునేవారు సెట్ బ్యాంక్ కాకుండా నిర్మాణం చేసుకోవడం వలన ఆ గల్లీలో రోడ్డు 10-15 ఫీట్లు మాత్రమే ఉంటుందని, ఆ గల్లీలో 18 ఫీట్లు గల్లి ఉన్నప్పటికీ స్టేట్ బ్యాంక్ 5 ఫీట్లు ఇల్లు నిర్మాణం చేసుకోవాలని మున్సిపాలిటీ వాళ్ళ పర్మిషన్ ఇచ్చినప్పటికీ నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టం వచ్చినట్టుగా నిర్మాణం చేసుకోవడం వల్ల మునుముందు ఈ గల్లీలో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతాయని పలుమార్లు మున్సిపాలిటీ కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చిన స్పందించడం లేదని సోమవారం కలెక్టర్ వినతిపత్రం అందజేసే సందర్భంగా తెలిపారు. వెంటనే స్పందించిన కలెక్టర్ అట్టి నిర్మాణాన్ని ఆపి స్టేట్ బ్యాంక్ నిర్మాణం చేసుకోవాలని అధికారులకు చెప్పారని ఆయన తెలిపారు.

## గీత కార్మికుడికి గాయాలు

అడ్డగూడూరు ప్రభాతవార్త:

మండలంలోని చిన్నపడిశాల గ్రామానికి చెందిన అంబటి చిన్న యాదయ్య అనే గీత కార్మికుడు సోమవారం తాడిచెట్టు పైనుంచి జారిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం యాదయ్య రోజు వారిలాగే తాడిచెట్టు ఎక్కి కళ్ళు తీస్తుండగా మోకు జారి కింద పడిపోయాడు. తీవ్ర గాయాలు కాగా కుటుంబ సభ్యులు చికిత్స కొరకు సూర్యాపేట ఏరియా హాస్పిటల్‌కి తరలించారు.

# అభాగ్యులకు అండా సిఎం సహాయనిధి

### నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం

*కట్టంగూర్,ఆగస్టు 12,ప్రభాతవార్త*

అభాగ్యులకు అండగా ఆర్థిక భరోసా ముఖ్యమంత్రి సహాయనిధి అని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. సోమవారం నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వివిధ కారణాలతో అనారోగ్యానికి గురై ఆర్థిక స్థోమతలేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు సిఎం సహాయనిధి నుంచి మంజూరైన నకిరేకల్ నియోజకవర్గంలోని కట్టంగూర్ మండలానికి చెందిన 61మంది లబ్ధిదారులకు రూ.23.84లక్షల విలువైన చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే వీరేశం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేయడం జరిగిందని, సిఎం సహాయనిధి పేదలకు వెలుగులు నింపుతుందని, ఆపదలో సిఎం సహాయనిధి ఆపద్బాంధవునిగా ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మాజీ జడ్పీటిసి మాద యాదగిరి, మాజీ ఎంపిపిలు రెడ్డిపల్లి



వెంకటమ్మసాగర్, కొండ లింగస్వామిగౌడ్, అయితగోని నారాయణగౌడ్, చింత వెంకట్‌నర్సు, దార బిక్షం, గడుసు సుధీర్‌రెడ్డి, అయితగోని నర్సింహగౌడ్, మిట్టపల్లి శివశంకర్, మర్రి రాజరత్నం,పొలిశెట్టి వెంకటేశ్వర్లు, ముత్యాల లింగయ్య, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులురెడ్డిపల్లి వీరస్వామి,బండారు ఆనంద్,అయితగోని సైదులుగౌడ్, చెరుకు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## హర్‌ఘర్ తిరంగా అభియాన్‌ను దిగ్విజయం చేయాలి

*కట్టంగూర్, ఆగస్టు 12,ప్రభాతవార్త*



భారతప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు ఆగస్టు 15వ తేదీన నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 11వ తేదీ నుంచి 15వ తేదీవరకు ప్రతి గ్రామంలో ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని బిజెపి మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు పబ్బు వెంకటేశ్వర్లుగౌడ్, గున్నాల నాగరాజులు పిలుపునిచ్చారు. కట్టంగూర్ మండలకేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ హర్‌ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని మహనీయుల విగ్రహాలు, స్మారక చిహ్నాల చుట్టూ పరిసరాలను పరిశుభ్రం చేయాలని, అమరవీరుల స్మారక చిహ్నాలు, విగ్రహాల వద్ద పుష్పాంజలి ఘటించాలని కోరారు. అదేవిధంగా ప్రతి ఇంటిపై జాతీయ జాతీయ జెండా ఎగిరేలాగా బిజెపి కార్యకర్తలు గ్రామాల్లో తిరంగా యాత్ర ర్యాలీలు నిర్వహించి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కోమటి భాస్కర్, పాదూరి వెంకట్‌రెడ్డి, బొడ్డుపల్లి అంజిబాబు, బిజెవైఎం మండల అధ్యక్షులు బత్తిని నాగరాజుగౌడ్, జలంధర్‌చారి, ఉబ్బని వెంకన్న,సిరిపురం వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన ర్యాలీ

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*



నల్గొండ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ నల్గొండ వారి ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన ర్యాలీ, మానవహారం నాగార్జున డిగ్రీ కళాశాల నుండి ర్యాలీ ప్రారంభించి క్లాక్ టవర్ వరకు కొనసాగించారు. మానవహారం అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించి డ్రగ్స్ దుష్పరిమాణాలను తెలిపి మాదక ద్రవ్య రహిత నవ సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర గురించి తెలియజేశారు. అలాగే మిర్యాలగూడ, హాలియా, దేవరకొండ, నాంపల్లి, చండూరు మరియు నకిరేకల్ ప్రధాన కేంద్రాలలో ఎక్సైజ్ ఇన్స్‌ఫెక్టర్ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంతోష్, నల్గొండ జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరిండెంట్ చాణక్య, కిషన్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్స్ రాకేష్, ప్రసాద్, ఇన్స్‌ఫెక్టర్, సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెవైఎం మండల అధ్యక్షులుగా బత్తిని నాగరాజుగౌడ్

*కట్టంగూర్,ఆగస్టు 12,ప్రభాతవార్త*



మండలకేంద్రమైన కట్టంగూర్ ఆవాస ప్రాంతమైన మిరసాహెబ్ గూడెంనకు చెందిన బత్తిని నాగరాజుగౌడ్‌ను భారతీయ జనతాపార్టీ యువమోర్చ అధ్యక్షులుగా నియమిస్తూ బిజెపి మండలపార్టీ అధ్యక్షులు పబ్బు వెంకటేశ్వర్లుగౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు సోమవారం నాగరాజుగౌడ్‌కు నియామకపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా నాగరాజుగౌడ్ మాట్లాడుతూ మండలంలో యువతను సమీకరించి బిజెవైఎంను బలోపేతం చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన మండల పార్టీ అధ్యక్షులు పబ్బు వెంకటేశ్వర్లుగౌడ్‌కు, ప్రధాన కార్యదర్శి గున్నాల నాగరాజుకు, జిల్లా నాయకులు కోమటి భాస్కర్,మండల వెంకన్న, పాదూరి వెంకట్‌రెడ్డి, ముదుసు బిక్షపతి, బొడ్డుపల్లి అంజిబాబు తదితరులకు ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో జలంధర్‌చారి తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

### -మరణించిన సమగ్ర శిక్ష ఉద్యోగులకు నివాళులు



**పెద్దఅడిశర్లపల్లి,ఆగష్టు12,ప్రభాతవార్త:** విద్యాశాఖలో విధులు నిర్వహిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉద్యోగ భధ్రత కల్పించాలని ఆ సంఘం నాయకులు డిమాండ్ చేశారు,సోమవారం నాడు మండల కేంద్రంలో మండల సమగ్ర శిక్ష ఉద్యోగులందరు సమగ్ర శిక్షలో పని చేస్తు మరణించిన వారికి నివాళులు అర్పించారు,ఈ సందర్భంగా వారు మట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులుగా పనిచేస్తున్న వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, పెరిగిన దరలకు అనుగునంగా వేతనాలు ఇవ్వాలని,ప్రతి ఉద్యోగికి జీవిత భీమా 10 లక్షలు,ఆర్యోగ భీమా 5లక్షలు భీమా సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు,ఈ కార్య క్రమంలో ఆ సంఘం నాయకులు బి.వెంకటేశ్వర్లు, లింగయ్య, రవిందర్, గొవిందు, సరళ,అశ్వని, సావిత్రి, ప్రేమ్‌సాగర్, రాందాసు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ సేన స్టేట్ జనరల్ సెక్రటరీ గా భూక్య జంపన్న

**ములుగు, ఆగస్టు 13, ప్రభాతవార్త :** సేవాలాల్ సేన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ములుగు మండలం అన్నంపల్లి గ్రామానికి చెందిన భూక్య జంపన్న నాయక్‌ను నియమించారు. సేవాలాల్ సేన రాష్ట్ర మహా సభలో సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు అంగోత్ రాంబాబు నాయక్ అధ్యక్షతన సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు ప్రేమ్‌నంద్ నాయక్ సేవాలాల్ సేన జాతీయ అధ్యక్షులు చిన్న బాబు నాయక్ సేవాలాల్ సేనా గౌరవ అధ్యక్షులు బాలాజీ నాయక్ సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ రాగురం రాథోడ్ సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేఖ్య నాయక్ ఎల్‌హెచ్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు దాస్ రామ్ నాయక్ మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ జోజు మహారాజ్ వీరి చేతుల మీదిగా నియామక పత్రాన్ని అందజేశారు. నిరంతరం కృషి చేస్తానని పేదలందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## పేదల పెన్నిధి ముఖ్యమంత్రి సహాయనిధి



*నార్కట్‌పల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త*

అనారోగ్యంతో కార్పొరేట్ వైద్యం చేయించుకోలేని పేదలకు పెన్నిధి ముఖ్యమంత్రి సహాయనిధి అని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం.ఇటీవలి ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న మండల కేంద్రానికి చెందిన ముగ్గురు లబ్దిదారులకు సోమవారం నకిరేకల్ లోని ఆయన క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన అందజేసి మాట్లాడారు.కార్యక్రమంలో మాజి సర్పంచ్‌లె బింగి కొండయ్య, కంచర్ల కుశల్ రెడ్డి, బింగి మహేశ్, ముద్దం నర్సింహ్మా, చింత శరత్, ప్రజాప్రతినిధులు నాయకులు లబ్దిదారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## కొనసాగుతున్న ప్రజావాణి

*కట్టంగూర్, ఆగస్టు 12,ప్రభాతవార్త*



మండలకేంద్రంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని చేపట్టారు.ఈసందర్భంగా ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఇందులో రెవెన్యూశాఖకు సంబంధించి రెండు అర్జీలు, పంచాయతీరాజ్‌శాఖకు సంబంధించి మూడు అర్జీలను స్వీకరించినట్లు ఎంపిడిఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు వెల్లడించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో మండల తహాశీల్దార్ గుగులోతు ప్రసాద్, సూపరింటెండెంట్ చింతమల్ల చలపతి, ఎపిఓ కడియం రాంమోహన్, ఎపిఎం కస్పరాజు సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్‌లో పార్కింగ్ పరేషాన్



## - రహదారులు ఆక్రమించి అడ్డగోలుగా వ్యాపారాలు
## - ఇందిరా, పొట్టి శ్రీరాములు, రాజీవ్‌సెంటర్లలో నిత్యం ట్రాఫిక్ సమస్య

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 12 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్‌లో రహదారులే పార్కింగ్ స్థలాలుగా మారుతుండటంతో నిత్యం హుజూర్‌నగర్‌లో ట్రాఫిక్ సమస్య జటిలమవుతుంది. పట్టణంలో ప్రధాన రహదారివిస్తరించినా ట్రాఫిక్ సమస య ఎక్కడ వేసిన గొంగళి అక క్కడే చందంగా ఉంది. పట్టణంలో అనేక మంది వ్యాపారులు రహదారులను ఆక్రమిస్తూ వ్యాపారాలు చేయడం ఇక్కడ పరిపాటిగా మారింది. దీంతో ఆయా షాపులకు వచ్చే వినియోగదారులు పార్కింగ్ ప్లేసులు లేకపోవడంతో రహదారిని పార్కింగ్ స్థలంగా మార్చుకొని వాహనాలను నిలుపుతుండటంతో పట్టణంలో ట్రాఫిక్ సమస్యతోపాటు అప్పుడపుడు రోడ్ల మీద ప్రమాదాలు జరుగుతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద గల పొట్టి శ్రీరాములు సెంటర్, లింగగిరి రోడ్డు, గాంధీపార్క్ రహదారి, రాజీవ్ సెంటర్, ఇందిరాగాంధీ చౌక్, యూనియన్ బ్యాంక్ ప్రాంతాలలో ఇష్టం వచ్చినట్లుగా రోడ్ల మీద వాహనాలను పార్కింగ్ చేస్తుండటం వల్ల ట్రాఫిక్ సమస్య రోజు రోజుకు అధికమవుతుంది. నియోజకవర్గ కేంద్రం కావడంతో వేలాది మంది ప్రజలు, వందలాది భారీ వాహనాలు, ఆర్టీసి బస్సులు, ఆటోలు, ఇతర వాహనాలు ప్రధాన రహదారి గుండా వెళ్లే సమయంలో ట్రాఫిక్ జాం అయి హారన్ చప్పుళ్లతో వీధుల వెంట వెళ్లే ప్రజలు, ప్రయాణీకులు ఇబ ్బందులు పడుతున్నారు. పట్టణంలో ఆటో డ్రైవర్ల ఇష్టారాజ్యంగా మారిందని విమర్శలు వి నవస్తున్నాయి. ఆటోలను, ప్రైవేట్ వాహనాలను ఎక్కడ పడితే అక్కడ నిలిపి ఉంచడం వల ్ల ట్రాఫిక్ సమస్య బాగా పెరుగుతుంది. గతంలో హుజూర్‌నగర్‌లో పొట్టి శ్రీరాములు సెంటర్, ఇందిరాచౌక్ వద్ద ట్రాపిక్ సమస్యతలెత్తకుండా ప్రతే ్యకంగా పోలీస్ సిబ్బందిని నియమించి జాగ్రత్తలు తీసుకునేవారు. కానీ కొంతకాలంగా పో లీస్ సిబ ్బంది ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడం వల్ల పెరుగుతున్న జనాభా, వాహనాల వల్ల ట్రాఫిక్ సమస్య తీవ్రతరంగా మారింది. మార్కెట్‌పరంగా రద్దీగా ఉండే పట్టణంలో అనేకచోట్ల ఉన్న ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రత్యేకంగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

*మఠంపల్లి ఆగష్టు 12 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శా స్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అను వంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్య లు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి

## -జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే

*భువనగిరి ప్రభాతవార్త:*



ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలందించిన అర్జీలను ప్రత్యేక దృష్టితో సత్వరమే పరిష్కార చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి 72 ఆర్జీలను స్వీకరించారు. అందులో రెవెన్యూ శాఖ 55, ఎంప్లాయిమెంట్ 5, పంచాయతీ రాజ్ 4, అటవీ శాఖ 2, మున్సిపాలిటీ 2, శిశు సంక్షేమ శాఖ, గ్రామీణాభివృద్ధి, ఆరోగ్య శాఖ, పోలీస్ శాఖలు ఒక్కొక్కటి చొప్పున ప్రజావాణిలో దరఖాస్తులు అధికారులకు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి శోభారాణి, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జగన్మోహన్ ప్రసాద్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# సీపీఐ శ్రేణులు స్థానిక సంస్థల ఎన్నికలు సిద్ధం కావాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు

*మోటకొండూర్ ప్రభాతవార్త:*



కమ్యూనిస్ట్ పార్టీ నాయకులంతా స్థానిక సంస్థల ఎన్నికలు సిద్ధం కావాలని కమ్యూనిస్ట్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో సీపీఐ నాయకులతో కలిసి జెండా ఆవిష్కరించారు. అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సీపీఐ మండల జనరల్ బాడి సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ.. గ్రామాల్లో నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ ఉండాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో అమలుకోసం నిరంతరం సీపీఐ పోరాడుతూనే ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు యానాల దామోదర్ రెడ్డి, బోలగాని సత్యనారాయణ, సీనియర్ నాయకులు రేగు సిద్ధయ్య, మండల కార్యదర్శి గదాగానీ మాణిక్యం, మండల కార్యవర్గ సభ్యులు ఆలేటి బాలరాజు, ముసుగు పెంటారెడ్డి, పల్లె వెంకన్న, బోల శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధి వార్త పత్రిక

## -పరిశోధనాత్మకమైన వార్తల సేకరణ జరగడం అభినందనీయం
## -జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే

*భువనగిరి ప్రభాతవార్త:*



ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధి వార్త పత్రిక అని, పరిశోధనాత్మకమైన వార్తల సేకరణలో వార్త తెలుగు జాతీయ దినపత్రిక ముందుకు పోతుండడం హర్షనీయమని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే ఉద్ఘాటించారు. సోమవారం ఆయన 27 సంవత్సరాలు పూర్తి చేసుకుని 28వ వార్షికోత్సవంలో అడుగుపెడుతున్న సందర్భంగా వార్త దినపత్రిక ప్రచురించిన ప్రత్యేక వార్షికోత్సవ సంచికను కలెక్టరేట్ కార్యాలయంలో ఆవిష్కరించారు. నిరంతరం ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావాలని, అందుకు పాత్రికేయులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి వార్త స్టాప్ రిపోర్టర్ పురుగుల మల్లేశం, బీబీనగర్ భువనగిరి రూరల్, రాజాపేట, ఆలేరు, యాదగిరిఒగుట్ట, అడ్డగూడూరు, మోటకొండూరు మండలాల పాత్రికేయులు ఆరుముళ్ళ సుదర్శన్, శ్రీనివాస్ రెడ్డి, ఉప్పల రమేష్, కుళ్ళ సిద్ధులు, ఇండ్ల మచ్చేందర్, తలపాక మహేష్, చామల మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భారీగా 200 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం

*మిర్యాలగూడ, అగస్టు 12 ప్రభాతవార్త*



మిర్యాలగూడలో సోమవారం మండలం, టాస్క్‌ఫోర్స్ పోలీసులు జరిపిన దాడుల్లో దాదాపు 230 క్వీటాళ్ల అక్రమ రేషన్‌బియ్యం పట్టుకున్నట్లు సమాచారం. మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం శివారులో లక్ష్మిబాలాజీ బిన్ని రైస్‌మిల్లులో లారీ, ఒక మినీ గూడ్స్‌వెహికల్‌లో తరలించేందుకు సిద్దంగా ఉన్న సుమారు 391 బస్తాల(దాదాపు200 క్వింటాళ్ల) రేషన్ బియ్యాన్ని పక్కా సమాచారంతో రూరల్ సిఐ వీరబాబుఅదేశాల మేరకు ఎస్ఐ నరేష్‌కుమార్ సిబ్బందితో దాడి చేసి స్వాధీనపర్చుకున్నట్లు సమాచారం. ఈ సంఘటనకు సంబంధించి మిల్లు యాజమాని నరేందర్‌పైకేసు నమోదుచేసినట్లు విశ్వసనీయసమాచారం. టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్న 30 క్వింటాళ్ల బియ్యం పట్టివేత: మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్‌బోర్డుకు చెందిన సన్నది రమణ ఎట్టకేలకు టాస్క్‌ఫోర్స్ పోలీసులకు చిక్కాడు. రమణ ఇంట్లో సుమారు30 క్వింటాళ్ల రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ చేసినట్లు సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేసి బియ్యాన్ని పట్టుకున్నారు. పట్టుబడిన బియ్యం స్వాధీనం చేసుకున్నారు. సదరు రేషన్ వ్యాపారి రమణ ఇంట్లో సోమవారం బియ్యం పట్టుబడగా అతనిపై కేసు నమోదు చేసిట్లుఒన్‌టౌన్ ఎస్ఐ సుధీర్‌కుమార్ తెలిపారు. కాగా ఒక వైపు పిడిఎస్ బియ్యం అక్రమ దందాపై వరుస దాడులు కొనసాగుతున్నప్పటికీ, దందాకుమాత్రం కట్టడి లేకపోవడం చర్చనీయాంశంగా మారింది.